ప్రజాశక్తి

బుధవారం 18 డిసెంబర్ 2024   8 పేజీలు





గుంటూరు   పల్నాడు

విద్యుత్ భవన్ ముట్టడి

- ఛార్జీల పెంపు, స్మార్ట్ మీటర్లు ఉపసంహరించుకోవాలి
- అదానీ కంపెనీతో ఒప్పందాలు రద్దు చేసుకోవాలి
- సిపిఎం ఆధ్వర్యంలో బైఠాయింపు



విద్యుత్ భవన్ వద్ద బైఠాయించిన సిపియం నాయకులు, కార్యకర్తలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించవద్దని, రాష్ట్ర ప్రభుత్వం అదానీ కంపెనీలతో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలు రద్దు చేసుకోవాలని, ట్రూఅప్, ఇంధన సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం పొన్నూరు రోడ్డులోని ఎపిసిపిడిసిఎల్ సూపరింటెండెంటింగ్ ఇంజినీర్ (ఎస్ఇ) కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజి మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉండగా విద్యుత్ భారాలపై బాదుడే బాదుడు అన్న ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పుడు కూటమి బాదుడు చూపిస్తున్నాడని విమర్శించారు. అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చి విస్మరించారన్నారు. విద్యుత్ మీటర్లు బిగించటాన్ని వ్యతిరేకించాలని, అవసరమైతే పగలగొట్టండని ప్రతిపక్షంలో ఉండగా నారా లోకేష్ ఇచ్చిన పిలుపును ఇప్పుడు ఎందుకు అమలు చేయట్లేదని ప్రశ్నించారు. గత వైసిపి అనుసరించిన విధానాలనే టిడిపి ప్రభుత్వం కూడా అమలు చేస్తోందని, ఇదేతీరు కొనసాగితే ప్రజాగ్రహం తప్పదని హెచ్చరించారు.

సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో సుమారు రూ.6వేల కోట్ల భారం మోపిందని, అదేమంటే గత ప్రభుత్వం చేసిన తప్పని చెబుతోందని విమర్శించారు. రూ.1700 కోట్లతో లంచాలతో గత ప్రభుత్వం చేసుకున్న విద్యుత్ ఒప్పందాన్ని ఎందుకు రద్దు చేయట్లేదని ప్రశ్నించారు. విద్యుత్ బిల్లులపై అదనపు ఛార్జీలు చాలవన్నట్లు ఇప్పుడు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని, వాటికి ఒక్కొక్క ఇంటికి అయ్యే ఖర్చు రూ.15 వేలను ప్రజల నుండే వసూలు చేస్తారన్నారు. అంతేకాకుండా రాత్రివేళ ఒక విధంగా, పగలు ఒక విధంగా రీడింగ్ తీసి కరెంటు ఛార్జీలు వసూలు చేస్తారని, ముందుగా రీఛార్జి చేసుకుంటేనే ఇంట్లో కరెంటు ఉంటుందని, చెల్లించిన బిల్లు అయిపోతే కరెంట్ కట్ అవుతుందని వివరించారు. ప్రజలపై మరింత భారం మోపటానికే ఈ స్మార్ట్ మీటర్లని, వీటిని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న వారి వద్దకు విద్యుత్ శాఖ జిల్లా ఎస్ఎఇ రామిరెడ్డి వచ్చి మాట్లాడారు. ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లు ప్రస్తుతం కమర్షియల్ విద్యుత్ వినియోగదారులకు, ఎక్కువ విద్యుత్ వాడుకుంటున్నా గృహాలకు మాత్రమే బిగిస్తున్నామని తెలిపారు. తక్కువ విద్యుత్ వాడుకునే పేదలకు ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించట్లేదని చెప్పారు. కాగా 41వ డివిజన్ పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లో ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ఇళ్లకు, ప్రజలు లేని సమయంలో బిగించారని చెప్పగా ఎస్ఎఇ స్పందిస్తూ ఆలాంటివి జరిగితే తమ దృష్టికి తేవాలని అన్నారు. స్మార్ట్ మీటర్లు ఉపసంహరించుకోకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు, ఎన్.భావన్నారాయణ, ఈమని అప్పారావు, నాయకులు డి.లక్ష్మీనారాయణ, బి.లక్ష్మణరావు, ఎంఎ.చిష్టి, బి.ముత్యాలరావు, కె.శ్రీనివాసరావు జి రమణ పాల్గొన్నారు.



డిగ్రీలు ప్రదానం చేస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. వేదికపై గవర్నర్, సిఎం తదితరులు

ఎయిమ్స్‌కు మరో పదెకరాలు

సిఎం చంద్రబాబు - ఘనంగా మొదటి స్నాతకోత్సవం

ప్రజాశక్తి - మంగళగిరి

ఎయిమ్స్‌కు మరో పదెకరాలు కేటాయిస్తామనిరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఆల్ ఇండియా మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) స్నాతకోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్నాతకోత్సవంలో సిఎం చంద్రబాబు మాట్లాడుతూ ఎయిమ్స్‌కు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో లేనివిధంగా ఎయిమ్స్‌కు అత్యుత్తమ ప్రాంతమైన మంగళగిరిలో 183 ఎకరాల స్థలం కేటాయించామని చెప్పారు. భవిష్యత్ అవసరాల కోసం మరింత భూమి కేటాయించాలని ఇటీవల ఎయిమ్స్ అధికార వర్గాలు కోరాయని, త్వరలోనే మరో 10 ఎకరాలు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామని సిఎం ప్రకటించారు. 2018లో తమ ప్రభుత్వ హయాంలోనే ఎయిమ్స్‌కు శంకుస్థాపన చేశామని, 960 బెడ్లతో రూ.1618 కోట్లతో దీనిని నిర్మించారని, తొమ్మిదేళ్లలో ఇది మంచి గుర్తింపు తెచ్చుకోవడం హర్షణీయమన్నారు. ఎయిమ్స్‌కు అప్రోచ్ రోడ్లు, జాతీయ రహదారితో అనుసంధానం, విద్యుత్, నీటి సరఫరా తదితర మౌలిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. రూ.10కే ఎయిమ్స్‌లో వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. మంగళగిరి ఎయిమ్స్ ప్రస్తుతం ర్యాంకింగ్‌లో దేశంలో 8వ స్థానంలో ఉందని, త్వరలోనే మొదటి స్థానంలో ఉండాలనేది తన ఆకాంక్షని చెప్పారు. రాజధాని అమరావతిని వచ్చే మూడేళ్లలో సుమారు రూ.50 వేల కోట్లతో అత్యద్భుతంగా నిర్మిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్మును మంత్రి లోకేష్ శాలువాతో సత్కరించారు.

పీడీఎస్ అక్రమార్కులపై పీడీ యాక్టు

మంత్రి నాదెండ్ల మనోహర్

2లో

'పది' ఉత్తీర్ణత పెంపుదలకు కృషి : డిఇఒ

ప్రజాశక్తి-గుంటూరు



జిల్లాలో రాబోయే పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఉత్తీర్ణత శాతం సాధించటానికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి.రేణుక తెలిపారు. నవంబర్ నుండి ప్రతి ఒక్క విద్యార్థిపై దృష్టి కేంద్రీకరించి, వారి పరీక్షల సన్నద్ధతకు తోడ్పాటు అందించే విధంగా అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. పదో తరగతి, ప్లస్2 పరీక్షలపై డిఇఒ మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ నంబర్ నుండే పదో తరగతి విద్యార్థులకు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతిరోజూ స్లిప్ టెస్ట్‌లు పెడుతున్నారని, విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకొని తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. ఇప్పటి వరకూ జరిగిన ఫార్మేటివ్, సమ్మేటివ్ పరీక్షల ప్రాతిపదికన వెనుకబడిన విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల కోసం ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నటు తెలిపారు. ప్రతి ఏటా జిల్లా పరిషత్ నుండి ఇస్తున్న స్టడీ మెటీరియల్, అల్పాహారం ఈ సంవత్సరం కూడా ఇవ్వాలని జెడ్పీ ఛైర్‌పర్సన్‌న కోరామని, వారు సానుకూలంగా స్పందించారని అన్నారు. ఉత్తీర్ణతలో జిల్లాను మొదటి స్థానంలో ఉంచటానికి కృషి చేయాలని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ హెచ్ఎంలకు దిశానిర్దేశం చేశారన్నారు. ప్లస్-2 తరగతుల్లోనూ ఉత్తీర్ణతశాతం పెంచటానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ప్రాజెక్టు కమిటీలపై ఉత్కంఠ

ప్రశాంతంగా డిస్ట్రిబ్యూటరీ కమిటీల ఎన్నికలు - నీటి సంఘాల ఎన్నికల్లో మలిదశ పూర్తి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



వినుకొండ పరిధిలో ఎన్నికైన వారిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

నీటి సంఘాల ఎన్నికలలో భాగంగా మంగళవారం జిల్లా వ్యాప్తంగా డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు ఎన్నికలు జరిగాయి. నీటి సంఘాలకు ఎన్నికయిన అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఈ కమిటీలను ఎన్నుకున్నారు. సాగునీటి సంఘాలతో పాటు డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు కూడా ఎన్నికలు పూర్తికావడంతో తరువాత ప్రాజెక్టు కమిటీ ఎన్నికలపై కూటమి నాయకులు దృష్టి సారించారు. అయితే ప్రాజెక్టు కమిటీలకు ప్రభుత్వం ఇంత వరకు తేదీలు ఖరారు చేయలేదని అధికారులు చెబుతున్నారు. ప్రాజెక్టు కమిటీలకు సంబంధించి కృష్ణా పశ్చిమ డెల్టాకు గతంలో రెండు సార్లు కొల్లూరుకు చెందిన మైనేని మురళీకృష్ణ, నంబూరుకు చెందిన నాగిరెడ్డి చైర్మన్లుగా పనిచేశారు.ఈసారి ప్రకాశం జిల్లా వారు ఈ పదవిని కోరుతున్నట్టు తెలిసింది. అలాగే నాగార్జున సాగర్ కుడికాలువకు సంబంధించి కూడా గుంటూరు, ప్రకాశం జిల్లాల మధ్య పోటీ నెలకొంది.

డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు సంబంధించి గుంటూరు జిల్లా పరిధిలో కృష్ణా పశ్చిమ డెల్టాలో మొత్తం ఆరు కమిటీలు, గుంటూరు ఛానల్ నుంచి రెండు, జిల్లాలోని సాగర్ ఆయకట్టు పరిధిలో మరో ఐదు కమిటీలకు ఎన్నికలు జరిగాయి. కృష్ణా పశ్చిమ డెల్టాకు సంబంధించి దుగ్గిరాల కమిటీకి ప్రెసిడెంట్‌గా జి.అనిల్‌కుమార్, కొలకలూరుకు జొన్నల మురళీకృష్ణారెడ్డి, తెనాలికి పెమ్మసాని శ్రీనివాస్, పొన్నూరు-1 కమిటీకి దేవరపల్లి పవన్‌కుమార్,

2లో



వెంకటరెడ్డి మృతదేహాన్ని పరిశీలిస్తున్న సిఐ

మద్యం మత్తులో హత్య

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

పాత గుంటూరు పోలీసు స్టేషన్ పరిధిలో తెనాలికి చెందిన యువకుడ్ని గుంటూరుకు చెందిన కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం తెల్లవారుజామున హత్య చేసినట్టు తెలిసింది. బాలాజీ నగర్ రాజీవ్ గృహ సముదాయం సమీపంలో ఈ ఘటన జరిగింది. హత్యకు గురైన వ్యక్తిని చప్పిడి వెంకటరెడ్డిగా గుర్తించారు. పాత గుంటూరు సిఐ సోమయ్య కథనం ప్రకారం... మద్యం మత్తులో స్నేహితుల మధ్య జరిగిన ఘర్షణలో వెంకటరెడ్డి తీవ్రంగా కొట్టి గాయపర్చారు. తరువాత అతన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదేహాన్ని సిఐ.వీరసోమయ్య పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పిడుగురాళ్లలో 20న జాబ్ మేళా

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 20న జాబ్‌మేళాను నిర్వహిస్తామని పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి తమ్మాజీరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇన్నోక్ సోర్స్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్, ఐలా అగ్రి సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, గుంటూరు హోమ్ కేర్ సర్వీసెస్ వంటి పలు రకాల కంపెనీల ప్రతినిధులు ఎంపికలు చేపట్టే జాబ్ మేళాకు గురజాల నియోజకవర్గ పరిసర ప్రాంత యువతీ,యువకులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంపికైన వారికి విద్యార్హతను బట్టి రూ.15 వేల నుండి రూ.35 వేల వరకు జీతం ఉంటుందని పేర్కొన్నారు. ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, డిప్లొమో, బీటెక్, ఫార్మసీ, పిజి చదువుకున్న 18-45 ఏళ్లవారు అర్హులని, బయోడేటా, ఆధార్, చదువు ధ్రువపత్రాలు, పాస్ పోర్టు సైజ్ ఫొటోలతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరుకావలని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎంపికలు ఉంటా యాని, ఇతర వివరాల కోసం పి.శ్రీకాంత్ 9492158153 ఫోన్ నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.



బాలలను పనిలో పెట్టుకుంటే కేసులు

ప్రజాశక్తి - పిడుగురాళ్ల

బాల కార్మిక వ్యవస్థ, వెట్టిచాకిరీ నిర్మూలనకు పోలీస్, రెవెన్యూ, సోషల్ వెల్ఫేర్, లేబర్, మెడికల్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, చైల్డ్ శాఖల ఆధ్వర్యంలో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని బాల కార్మికులతో పని చేయిస్తే కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తామని కార్మిక శాఖ పిడుగురాళ్ల పట్టణ సహాయ అధికారి నాగరాజు అన్నారు. మానవ అక్రమ రవాణా నివారణ శాఖ (ఏహెచ్ టియు), కార్మిక శాఖ సంయుక్తంగా బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా ఆపరేషన్ స్వేచ్ఛ-4 పేరుతో సోమవారం పిడుగురాళ్ల పట్టణంలోని పలు సున్నపురాయి మిల్లులు, హోటళ్లలో, రాజుపాలెం మండలంలోని స్పిన్నింగ్ మిల్లుల్లో మంగళవారం తనిఖీ నిర్వహించారు. స్పిన్నింగ్ మిల్లులో ఇద్దరు బాలికలను గుర్తించి యజమాన్యంపై కేసులు నమోదు చేశామన్నారు. బాలికల తల్లిదండ్రులతో మాట్లాడి వారిని బడికి పంపించేలా కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు. బాల కార్మికులతో వెట్టిచాకిరి చేయించే వారి వివరాలు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. తనిఖీల్లో అసిస్టెంట్ ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్ సుధాకర్, పల్నాడు జిల్లా మానవ అక్రమ రవాణా నివారణ శాఖ, అధికారులు, డిసిపియు ఎస్‌డబ్ల్యు, ఎన్‌జిఒ ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

పెన్షనర్లకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటాం

ప్రజాశక్తి - వినుకొండ

విశ్రాంత ఉద్యోగి కుటుంబానికి పెన్షన్ రక్షణకవచం లాంటిదని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం భవనంలో పెన్షనర్ల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించగా జీవీ ఆంజనేయులుతోపాటు మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు హాజరయ్యారు. డీఎస్ నకరా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో పెన్షనర్లకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటామన్నారు. కొంత సమయం తీసుకుని పెండింగ్‌లో ఉన్న 4 డీఏలు ఇవ్వాలని సీఎం చంద్రబాబును కోరతానని చెప్పారు. బకాయిలన్నీ వచ్చేలా కృషి చేస్తామన్నారు. పెన్షనర్ల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను అభినందించారు.



పీడీఎస్ అక్రమార్కులపై పీడీ యాక్టు : మంత్రి మనోహర్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ప్రజా వ్యవస్థను, ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తే ఉపేక్షించేదిలేదని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఇటీవల మచిలీపట్నం జెఎస్ వేర్ హౌస్ గిడ్డంగిలో జరిగిన రేషన్ బియ్యం దారి మళ్లింపుపై మంగళవారం తెనాలి జనసేన కార్యాలయంలో మీడియాకు వివరాలు వెల్లడించారు. ఖరీఫ్ సీజన్లో రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యం నిల్వలపై ప్రభుత్వానికి కచ్చితమైన సమాచారాన్ని తెలపడానికి నవంబరు 26న రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఎమ్‌డి వేర్‌హౌస్ మేనేజ్‌మెంట్ సిస్టం అనే సంస్కరణ తీసుకొచ్చారని అన్నారు. రాష్ట్రంలో ఉన్న 104 బఫర్ స్టోరేజిలలో స్టాక్ తెలుసుకోవడానికి కొత్త సంస్కరణ ద్వారా నిర్వహించిన తనిఖీల్లో జెఎస్ వేర్‌హౌస్‌లో అక్రమాలు వెలుగులోకి వచ్చాయని చెప్పారు. తీగ లాగితే డొంక కదిలినట్లు లారీ వేమెంట్లో సాంకేతిక లోపాలు కారణంగా తమ గోడౌన్‌లో 3 వేల బ్యాగులు అదనంగా ఉన్నట్లు జెఎస్ గోడౌన్ యజమాని పేర్ని జయసుధ కృష్ణా జిల్లా కలెక్టర్‌కు లేఖ ద్వారా తెలపటం పలు అనుమానాలకు తావిచ్చిందని అన్నారు. తనిఖీల్లో 243 మెట్రిక్ టన్నుల దాన్యంపై రూ 2.22 కోట్ల అవినీతి బయట పడిందని చెప్పారు. తప్పు తెలుసుకున్న యాజమాన్యం రూ.1.70 కోట్ల రెండు డీడీలను కృష్ణా జిల్లా కలెక్టర్‌కు పంపించారని అన్నారు. సమగ్రమైన విచారణ ద్వారా ఘటనలో వాస్తవాలను వెలికి తీస్తామన్నారు. పిడిఎస్ అక్రమార్కులపై పీడీ యాక్టు కింద కేసులు నమోదు చేస్తామని తెలిపారు.



స్వర్ణోత్సవ మహాసభ ఆహ్వాన ప్రతులు ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

5-8 తేదీల్లో యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కాకినాడలో జనవరి 5, 6, 7, 8 తేదీల్లో జరగనున్న యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభను జయప్రదం చేయాలని పల్నాడు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరెడ్డి, ఎం.మోహనరావు అన్నారు. నరసరావుపేటలోని సంఘం జిల్లా కార్యాలయంలో మంగళవారం మహాసభ ఆహ్వాన పత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుటిఎఫ్ స్థాపించి 50 ఏళ్ళ పూర్తయిన నేపథ్యంలో కాకినాడలోని పీఆర్ డిగ్రీ కళాశాలలో స్వర్ణోత్సవ మహాసభలకు ఉపాధ్యాయులు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో కీలక భూమిక పోషించడంతోపాటు ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు యుటిఎఫ్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. విద్యతో పాటు ఉద్యమ, సాహితీ మహిళా సదస్సులను ఏర్పాటు చేస్తున్నారని వివరించారు. మహాసభలో ప్రత్యామ్నాయ విద్యా విధానంపై చర్చించి, తీర్మానాలు ఆమోదిస్తారని తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు షేక్ ఖాసింపీరా, నాయకులు కె.కోటేశ్వరరావు, తిరుపతిస్వామి, టి.వెంకటేశ్వర్లు, రవిచంద్ర, పి.సత్యానందరావు, డిఎస్ఎస్ మూర్తి, కె.వెంకటేశ్వరరావు, ఒ.కోటేశ్వరరావు, నాగరాజు, ఎం.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

30 రకాల విత్తనాల సాగుతో భూసారం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : భూమి ఉత్పాదక శక్తిని పెంచేందుకు ప్రకృతి సాగు దోహదం చేస్తుందని పల్నాడు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె.అమల కుమారి అన్నారు. నరసరావుపేటలోని అంజిరెడ్డి మీటింగ్ హాల్లో వినుకొండ, బెల్లంకొండ మండలాల సిబ్బందికి 5 రోజుల శిక్షణలో భాగంగా మంగళవారం రెండో రోజు ఆమె మాట్లాడారు. తొలకరి వర్షానికి ముందుగా భూమిలో 30 రకాలు వివిధ జాతులు ఆహార ధాన్యాలు (జొన్నలు, సజ్జలు, రాగులు, మొక్కజొన్న, గోధుమలు, వడ్లు, వరిగలు), పప్పు ధాన్యాలు (కందులు, పెసలు, మినుములు బొబ్బర్లు, సెనగలు, ఉలవలు), నూనె గింజల జాతి (వేరుశనగ, పొద్దుతిరుగుడు, నువ్వులు, ఆవాలు), సుగంధ ద్రవ్యాలు (ధనియాలు, మెంతులు), పచ్చిరొట్ట (జీలుగ, పిల్లిపెసర, జనుము), ఆకుకూరలు (తోటకూర, గోంగూర, చుక్కకూర, పాలకూర), కూరగాయలు (టమాట, బెండ, వంగ, గోరు చిక్కుడు, చెట్టు చిక్కుడు), తీగజాతి (దోస, బీర, సొర, కాకర), దుంపజాతి (ఉల్లి ముల్లంగి) సాగు చేపట్టాలని చెప్పారు. ఎకరాకు సుమారు 30 కిలోలు చల్లడం ద్వారా భూమికి వివిధ రకాల మొక్కల నుండి అన్ని రకాల సూక్ష్మజీవులు అందుబాటులోకి రావడంతో పాటు భూమిలో కార్బన్ శాతం పెరుగుతుందని, దీనివలన తరువాత వేయబోయే ప్రధాన పంటకు అన్ని రకాల పోషకాలు లభ్యమవుతాయని వివరించారు. ప్రతి రైతు వారికున్న మొత్తం వ్యవసాయ క్షేత్రంలో 30 రకాల విత్తనాలు వేయడం విధానం ఆచరించడం ద్వారా రసాయన వ్యవసాయంలో కోల్పోయిన కర్బన శాతాన్ని తిరిగి భూమికి అందించవచ్చని చెప్పారు. కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం ప్రేమ్‌రాజ్, డిపి సిబ్బంది పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా అభివృద్ధికి అవకాశాలను అన్వేషించండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

స్వర్ణాంధ్ర విజన్ -2047 లక్ష్యాలకు అనుగుణంగా జిల్లా అభివృద్ధికి అవకాశాలను శాఖల వారీగా అన్వేషించాలని అధికారులను జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. వ్యవసాయ ఆధారిత జిల్లాగా ఉన్న పల్నాడులో పారిశ్రామిక, సేవా రంగాల అభివృద్ధికి గణనీయ అవకాశాలున్నాయన్నారు. విజన్ 2047- పల్నాడుజిల్లాపై నరసరావుపేట కలెక్టరేట్‌లో మంగళవారం సమీక్షించిన కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పర్యాటకం, ఫార్మా, ఐటీ రంగంలో పెట్టుబడులు ఆకర్షించే అవకాశాలపై దృష్టి సారించాలన్నారు. విశాలమైన గదులు ఉండేలా హోటళ్ల నిర్మాణం ఉండాలన్నారు. నాగార్జున సాగర్, కోటప్పకొండ, కొండవీడు కోట, అమరావతి లాంటి పర్యాటక ప్రాంతాలను కలుపుతూ టూరిస్ట్ ప్యాకేజీలు అందించాలని, జిల్లాకు వచ్చిన పర్యాటకులు ఎక్కువ రోజులు ఆహ్లాదంగా గడిపేందుకు వసతుల కల్పన చేయాలని సూచించారు. వ్యవసాయ రంగంలో సైతం డ్రోన్ల వినియోగం, యాంత్రీకరణ, ఉద్యాన పంటలు విస్తీర్ణం, పాల దిగుబడి పెంచాల్సి ఉందన్నారు. రానున్న రోజుల్లో వాట్సాప్ గవర్నెన్స్ వంటి పద్ధతుల ద్వారా ప్రజలకు సేవలు అందించే విధానంలో రానున్న మార్పులకు అధికారులు సిద్ధం కావాలన్నారు. గ్రామ వార్డు సచివాలయాల రేషనలైజేషన్ విషయమై సిబ్బంది సమాచారం ఇవ్వాలన్నారు. విద్య, ఆరోగ్య సూచీలు మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మరో మూడు నెలల్లో ముఖ్యమంత్రి నిర్వహించే కలెక్టర్ల సమావేశనాటికి జిల్లాలో పురోగతి స్పష్టంగా కనిపించాలని చెప్పారు. సమీక్షలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే, డీఆర్వో మురళి, జిల్లా అటవీ అధికారి కృష్ణప్రియ, సిపిఒ జి.శ్రీనివాస్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రాజెక్టు కమిటీలపై ఉత్కంఠ

(మొదటి పేజీ తరువాయి)

పొన్నూరు-2కి గనిశెట్టి రామకృష్ణ, చేబ్రోలు కమిటీకి నువ్వుల సునీల్ చౌదరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే గుంటూరు ఛానల్-1 కమిటీకి డి.బి.బాబు, గుంటూరు ఛానల్ -2కి ఉప్పుటూరి తిరుపతిరావు ఎన్నికయ్యారు. నాగార్జున సాగర్ పరిధిలో మేడికొండూరు డిస్ట్రిబ్యూటరీ కమిటీకి నల్లజర్ల రవికుమార్, ఫిరంగిపురం కమిటీకి ఆరే పున్నారెడ్డి, గుంటూరుకు ఎ.నాగేశ్వరరావు, పొన్నేకల్లుకు గుంటుపల్లి మధుసూధనరావు, పెదనందిపాడుకు కల్లూరి కుసుమ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా వి.శేషగిరిరావు (దుగ్గిరాల కమిటీ), తాడిబోయిన నాగేశ్వరరావు (కొలకలూరు), యలవర్తి రఘుబాబు (తెనాలి), బొలగాని రామారావు (పొన్నూరు-1), అన్నవరపు హనుమాయమ్మ (పొన్నూరు-2), కల్లూరి తిరుపతిరావు (చేబ్రోలు), సాదు కొండలరావు (గుంటూరు ఛానల్-1), పసుపులేటి శ్రీనివాసరావు (గుంటూరు ఛానల్-2), యలమంచిలి రామకృష్ణ చౌదరి (మేడికొండూరు), ఎం.శ్రీనివాసరెడ్డి (ఫిరంగిపురం), పి.కోటేశ్వరరావు (గుంటూరు కమిటీ), గర్నేడి శ్రీనివాసరావు (పొన్నేకల్లు), మండవ శ్రీనివాసరావు (పెదనందిపాడు) ఎన్నికయ్యారు.

బాపట్ల జిల్లా పరిధిలో పొన్నూరు -3 కమిటీ అధ్యక్షులుగా ఇనగంటి శ్రీకాంత్‌బాబు, ఉపాధ్యక్షులుగా బి.వెంకటేశ్వర్లు, జాగర్లమూడి కమిటీకి అధ్యక్షులుగా టి.శివారెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎం.ఇస్మాయిల్ ఎన్నికయ్యారని అధికార వర్గాలు తెలిపాయి. నాగార్జున సాగర్ కుడికాలువ పరిధిలో 32 డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు సంబంధించి అధ్యక్ష, ఉపాధ్య పదవులకు ఎన్నికలు పూర్తయ్యాయి. వైసిపి ఎన్నికలను బహిష్కరించడంతో కూటమి పార్టీల మధ్య స్వల్ప పంపకాలు జరిగాయి. అధికారపార్టీ 90 శాతం పదవులను కైవసం చేసుకుంది. 10 శాతం పదవులను జనసేనకు ఇచ్చారు. నకరికల్లు డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు గా చెన్నుమల్లు మోహన్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కాల్వపల్లి శ్రీనివాస్ రెడ్డి, ముప్పాళ్ల కమిటీకి అధ్యక్షులు గా గోగినేని కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా బైరవనేని తిరుపతిరావు, సత్తెనపల్లికి అధ్యక్షులుగా గుంటూరు రమేష్,ఉపాధ్యక్షులుగా ఆర్.చంద్రమౌళి ఎన్నికయ్యారు. వినుకొండ పరిధిలోని 5 డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు మంగళవారం ఎన్నికలు జరిగాయి. వినుకొండ అధ్యక్షులుగా గడిపూడి వేణుగోపాల్, చీకటీగలపాలెం అధ్యక్షులుగా ముత్తినేని ఏడుకొండలు, ఉపాధ్యక్షులుగా కామశెట్టి కొండలు, ఐనవోలు కమిటీకి అధ్యక్షులుగా రావుల బుజ్జి, ఉపాధ్యక్షులుగా ఫణిదపు గాశేశ్వరరావు, త్రిపురాపురం అధ్యక్షులుగా గంగినేని రాఘవరావు, ఉపాధ్యక్షులుగా మేదరమెట్ల శ్రీనివాసరావు, ములకలూరు అధ్యక్షులుగా నక్కా బుల్లేశ్వరరెడ్డి, ఉపాధ్యక్షులుగా గోరంట్ల సాంబశివరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరికి ఎన్నికల అధికారులు ఎన్నిక ధ్రువీకరణ పత్రాలు అందచేశారు.

నడికుడిలో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-దాచేపల్లి : మండలంలోని నడికుడిలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. మిర్చి యాజమాన్య పద్ధతులపై మండల వ్యవసాయాధికారి పాపకుమారి వివరించారు. సూపర్ ఫాస్పేట్ ఎరువును దుక్కిలో వేసుకోవాలని, అప్పుడు వేయనివారు ప్రస్తుతం సూపర్ పాస్ఫేట్ ఎరువును వాడితే క్యాల్షియం, జింకు, పొటాష్ పోషకాలు ఉండటం వంటలో తాలు శాతం తగ్గుతుందని చెప్పారు. రసాయన ఎరువులకు బదులుగా జీవన ఎరువులు, పశువుల ఎరువులు వేసుకోవాలని సూచించారు. కంది పంటలో తీసుకోవాల్సిన చర్యలనూ వివరించారు.



12 మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్ : రాజుపాలెం మండలం ఉప్పలపాడు గ్రామ విష్ణుపురం తండాలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి 12 మద్యం బాటిల్స్ ను స్వాధీనం చేసుకున్నారు. సమాచారం మేరకు సత్తెనపల్లి ఎక్సైజ్ సిఐ పి విజయ్ కుమార్ సిబ్బందితో మంగళవారం దాడిచేసి ఓ వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి 12 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని .అతనిపై కేసు నమోదు చేసినట్లు సిఐ విజయ్ కుమార్ తెలిపారు.

కాల్వలో దూకి మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి- మాచర్ల : మాచర్ల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన వివాహిత కొమ్ము శిరోమణి(38) మంగళవారం ఉదయం కంభంపాడు బ్రిడ్జి వద్ద నాగార్జునసాగర్ కుడికాల్వలో దూకి ఆత్మచేసుకొంది. శిరోమణి భర్త ఆనందబాబు గ్రామంలోనే సెంట్రింగ్ పనిచేస్తుంటాడు. మధ్యాహ్న సమయంలో ఇంటికి వెళ్ళిన ఆనందబాబుకు శిరోమణి కనపించకపోవటంతో వెతుకులాడుతూ కుడి కాలువ వైపు వెళ్ళిందని తెలుసుకొని కాల్వ వెంబటి వెతకగా చెట్టుకు తట్టుకొని శిరోహణి మృతదేహం కనిపించింది. వారికి ఒక కుమార్తె, ఒక కుమారుడు. కొంత కాలంగా శిరోమణి మానసిక సమస్యతో ఇబ్బంది పడుతున్నట్లుగా బంధు వులు తెలిపారు. మాచర్ల రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మహిళపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు

ప్రజాశక్తి- మాచర్ల : మాచర్ల మండలం రాయవరం గ్రామానికి చెందిన పాల వ్యాపారి పినపాటి రమేష్‌ను కులంపేరుతో దూషించి దాడిచేసిన కేసులో గుండాల లక్ష్మీపై ఎస్సీఎస్టీ కేసు సోమవారం రాత్రి మాచర్ల రూరల్ పోలీస్‌స్టేషన్‌లో నమోదు అయింది. రూరల్ పోలీసులు కథనం ప్రకారం ఈనెల 10వ తేదీన రాయవరం గ్రామానికి చెందిన పాలవ్యాపారి రమేష్ రాయవరం జంక్షన్‌లోని కూరగాయల మార్కెట్ వద్దకు తన గేదెలకు మేతగా వేసేందుకు మిగిలిపోయిన కూరగాయలు కోసం వెళ్ళాడు. అక్కడే బడ్డీ కొట్టు నడుపుకొనే గుండాల లక్ష్మీ సమీపంలో ఉన్న ఆలయంలోని డ్రమ్మును తీసుకున్నావంటూ రమేష్‌పై దాడి చేసింది. కులంపేరుతో దూహించింది. ఈ మేరకు రమేష్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని, విచారణ అనంతరం కేసు నమోదు చేసినట్లు మంగళవారం పోలీసులు తెలిపారు.

మహిళ మెడలోని గొలుసు అపహరణ

ఒకేరోజు రెండు చోట్ల ఘటన

ప్రజాశక్తి–తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలో చైన్స్ స్నాచర్స్ రెచ్చిపోతున్నారు. ఇటీవల కాలంలో తగ్గినట్లే తగ్గి మరల రోడ్డు మీద నడిచి ఒంటరి మహిళ ను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు తెగబడుతున్నారు. మంగళవారం తాడేపల్లి కొత్తూరులోని ఆంజనేయస్వామి గుడి సమీపంలో స్థానికంగా నివాసం ఉంటున్న దొంతి రెడ్డి సుగుణ రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళుతుంది. నల్లటి పల్సర్ బైక్ పై వచ్చిన ఇద్దరు అగంతకులు సుగుణ మెడలోని సుమారు రెండు లక్షల రూపాయలు విలువ చేసే గొలుసును తెంచుకొని బైక్ పై అంతే వేగంతో పారిపోయారు. బైక్ నడిపే వ్యక్తి హెల్మెట్ ధరించే ఉండగా వెనక కూర్చున్న వ్యక్తి తన ముఖం కనపడకుండా గుడ్డ కట్టుకున్నారు. ఇదే తరహాలో అరవింద హై స్కూల్ సమీపంలో కూడా మహిళ మెడలోని గొలుసును దుండగులు తెంచుకొని పారిపోయారు. రెండు ఘటనలు ఆ ఇద్దరు వ్యక్తులే చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. బాధితులు తాడేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు. పోలీసులు కేసు విచారిస్తు న్నారు.

టిడిపి ఏజెంట్లపై దాడి కేసులో 15 మంది అరెస్టు

ప్రజాశక్తి- మాచర్ల

గత సార్వత్రిక ఎన్నికల రోజు వెల్దుర్తి మండలం కండ్లకుంట గ్రామంలో పోలీంగ్ బూత్‌ల వద్ద టిడిపి ఏజెంట్లపై దాడిచేసిన కేసులో 15 మందిని అరెస్టు చేసినట్లు వెల్దుర్తి ఎస్ఐ సమందర్ వలి మంగళవారం తెలిపారు. ఎన్నికల రోజు మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి స్వగ్రామమైన వెల్దుర్తి మండలం కండ్లకుంటలో టిడిపి తరుపున ఏజెంట్లగా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మాణిక్యరావు, గిరిజ చెంచు సామాజిక వర్గానికి చెందిన శీలం పిన్నయ్యలు ఉన్నారు. వారిపై వైసిపి వర్గయులు పోలీంగ్‌బూత్ వద్ద దాడిచేసి గాయపర్చారు. ఆ సమయంలో నమోదైన కేసులో కండ్లకుంట గ్రామానికి చెందిన 15 మందిని అరెస్టు చేసినట్లు, వారిని కోర్టు హాజరు పర్చనున్నట్లు తెలిపారు.

4700 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి- వెల్దుర్తి

మాచర్ల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామ అటవీప్రాంతాల్లో మంగళవారం ఎస్‌టిఎఫ్ విజయవాడ, ఎన్‌ఫోర్స్‌మెంటు గుంటూరు, ఇఎస్‌టిఎఫ్ నర్సరావుపేట, మాచర్ల, పిడుగురాళ్ళ, గురజాల టీంలు మూకుమ్మడి దాడులు నిర్వహించారు. ఎక్సైజ్ దాడులలలో నాటుసారా తయారీకి సిద్ధం చేసిన 4700 లీటర్ల బెల్లపు ఊటను ధ్యంసం చేయటం జరిగినది అని మాచర్ల ఎక్సైజ్ సిఐ వెంకటరమణ తెలిపారు. ఎవరైనా నాటు సారాయి, ఇతర రాష్ట్రాలకు చెందిన నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ అమ్మితే వారిపై దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటువంటి వారి సమాచారాన్ని తెలియపరిచిన వారి పేర్లు వివరాలను గోప్యంగా ఉంచుతామని సిఐ వెంకటరమణ తెలిపారు.

ఘనంగా పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల జన్మదిన పురస్కరించుకొని మంగళగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ సలీం ఆధ్వర్యంలో మంగళవారం జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మంగళగిరి కృష్ణ చైతన్య వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే చిన్న కాకాని షైన్ ఆశ్రమంలో అనాధ పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్ హనుమంతరావు, ఆర్ పూర్ణచంద్రరావు, కే కష్ణ చౌదరి, ఎం శ్రీనివాస్ కుమార్, జి జాన్ బాబు, డి మల్లేశ్వరరావు, సిహెచ్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

GENERAL NOTICE

IN THE COURT OF THE ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION):: TENALI

I.P No: 44 / 2024

BETWEEN :

Jupudi Subrahmanyam, S/o. Sriramulu, R/o Door No: 7-16-26. Nallurivari Street, Ganganammapet, Tenali, Guntur District. ...Petitioner

And

1)Kagita Kaleswara Rao,S/o.Somaiah,R/o.D.No. 1-11/16, New Bazar Street, Challapalli, NTR Dt., 2) Challamcherla Subba Rao,S/o.Raghunanda Rao, R/o.D.No: 2-156-121, Near Municipal Office, Narasaraopet, Palnadu Dt., 3)Kotamasu Tandava Krishna,S/o.Chalameswar Rao, R/o.D.No.4/12, Chavali Village & Post, Guntur Dt., 4) Kolli Satya Narayana, S/o.Rama Rao,R/o.D.No: 14-102/, Near RTC Bus Stand, Amartaluru.,5)Ch. Gupta,S/o not known to Petitioner, Prop. of Sri Bala Balaji General Merchants,#29-1-110/C, Tadepallegudem, West Godavari Dt., 6)Hasnabad Srinu, S/o.Sankaraiah, R/o.D.No.12-1/11,Hasnabad, 7) Amara Venu,S/o. Sambaiah,R/oD.No:15-16/A,Upputuru, Ongole Dt.,8) Saggula Poorna Chandra Rao,S/o.Ramaiah,R/o D.No:25-1-110/C1,Near Bose Road, Tenali.,9) Butchu Mohan Rao,S/o. Ramalingaiah,R/o. D.No: 16/C-110, Near GT Raod, Tenali,10)Kodali Kishore, S/o. Mohan Rao, R/o. D.No: 1-10/C, Turakapalem(V), Guntur (Md&Dt),11)Modukuru Prasad,S/o. Singaiah, R/o.D.No:110-1/A, Near Sivalayam Temple, Tenali, 12)Auto Nagu,S/o.Somulu, R/o.D,No.15-116/A1C, Malapalle, Tenali.,13)Ch. Ravi Prasad,S/o.Chinna Rao, R/o.D.No.121-26/A, Chakali Cheruvu, Tenali, 14)The Official Receiver, Court Campus, Guntur. ...Respondents

పై నెంబరు ఐ.పి.లోని పిటీషనరు తనను ఇన్ సాల్వెంట్ డిక్లేర్ చేయమనికోరుచూ దాఖలుచేసిన పిటీషనులో ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు వగైరాలు ఉన్నచో తెలుపుకొనవలసినదిగా కోరుచూ శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తం **ది.23-12-2024**కి వాయిదావేసినారు. కావున ఆక్షేపణలు ఉన్న వారు వాయిదా రోజు **ఉ.గం.10-30ని.**లకు పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది:**23-12-2024**

ముప్పానేని శ్రీనివాస రావు, పిటీషనరు తరపు అడ్వకేట్, 2వలైను కన్నా వారి తోట , గుంటూరు,సెల్:93927 94223,

దావా సమన్లు

మహారాజశ్రీ గుంటూరు 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

ఓ.యస్.నెం.91/2023

బిట్వీన్:

పరుచూరి శ్రీనివాస రావు ....వాది

మరియు

దళరాజుల రమ్య ప్రియ వగైరాలు ... ప్రతివాదులు

టు,

డి-1: దళరాజుల రమ్య ప్రియ, తండ్రి.కోటేశ్వర రావు,సాకిన్.ఫ్లాటు నెం.106,శబరిగిరి టవర్స్, 6/1చంద్రమౌళీనగర్, గుంటూరు.

డి-2: జమ్మలమూడి ఉదయ్ కిరణ్, తండ్రి.ఇమానేల్, నివాస డోర్ నెం.36-90, అంకమ్మ నగర్ 2వలైను, గుంటూరు.

పై నెంబరు దావాలో 1&2 ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:10-01-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:10-01-2025

కె.ఎస్.టి.సింగ్,
వాది తరపు అడ్వకేట్,
అరండల్ పేట, గుంటూరు.

NOTICE

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET DISPUTE NO.59/2024

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT

AND

MR.B.SURESH AND OTHERS ...OPPONENTS

TO

OPPONENT NO.1: MR.BODDU SURESH, S/O.B.NARASIMHA RAO, R/O. FLAT NO.106, SAI NIVAS APARTMENTS, KARAMPUDI ROAD, GURAZALA.

OPPONENT NO.2: MR.BODDU NARAIMHA RAO, S/O.B.VEERAIAH, R/O.D.NO.4-171, SBI STREET, GURRAZALA.

OPPONENTNO.3: MR.GANDHAM HANUMANTHARAO, S/O.G.GURAVAIAH, R/O.F.NO.108, SAI NIVAS APARTMENTS, KARAMPUDI ROAD, GURAZALA.

OPPONENT NO.5: MRS.BODDU SESHA SOWJANYA, W/O.B.SURESH, R/O.F.NO.106, SAI NIVAS APARTMENTS, KARAMPUDI ROAD, GURAZALA.

OPPONENT NO.6:MRS.BODDU KOTESWARAMMA, S/O.B.NARASIMHA RAO, R/O.D.NO.4-171, SBI STREET, GURAZALA.

Please take notice that the above dispute is filed against Opponent Nos.1,2,3,5 and 6 of you and 2 others for recovery of Rs.5,96,990/- (Rupees FIVE LAKHS NINETY SIX THOUSAND NINE HUNDRED AND NINETY ONLY) and the same is posted to 4-01-2025 for the appearance of you i.e., Opponent Nos.1,2,3,5 AND 6 before the Deputy Registrar of Chits, Narasarao pet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

NOTICE

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET DISPUTE NO.12/2024

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT

AND

MR.PALLAPU SIVAIAH AND OTHERS ...OPPONENTS

TO

OPPONENT NO.1: MR.PALLAPU SIVAIAH, S/O.P.NAGESWARA RAO, W/AS. A.R.CONSTABLE (URBAN), ST.NO. ARPC-4588, O/O.D.A.R.SP. OFFICE, GUNTUR. R/O.D.NO.1-11-8/5, NEAR JANDACHETTU, BARAMPET, NARASARAOPET. PALNADU DIST.

OPPONENT NO.2: MR.ETUKURU VEERRAJU, S/O.E.SUNDARA RAO, A/A.37 YEARS, W/AS.A.R.POLICE CONSTABLE, ST.NO.ARPC-3420, O/O.D.A.R./S P OFFICE, (URBAN), GUNTUR. R/O. D.NO. 7-8, ETUKURU (P), GUNTUR RURAL, GUNTUR.

OPPONENT NO.5: MR.JAMPANI SAMBASIVA RAO, S/O.J.SATYANARAYANA, W/AS.POLICE CONSTABLE, ST.NO. ARPC4653, PLATOON-IV, SP OFFICE (URBAN), NEAR COLLECTORATE, GUNTUR. R/O.BACK SIDE OF KKR FUNCTION HALL, NAGARAMPALEM, GUNTUR.

Please take notice that the above dispute is filed against Opponent Nos.1,2 and 5 of you and 3 others for recovery of Rs.1,32,977/- (Rupees ONE LAKH THIRTY TWO THOUSAND NINE HUNDRED AND SEVENTY SEVEN ONLY) and the same is posted to 4-01-2025 for the appearance of you i.e., Opponent Nos.1,2 and 5 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

NOTICE

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET DISPUTE NO.48/2024

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT

AND

MS. SK.M.SHAREEF AND OTHERS ...OPPONENTS

TO

OPPONENT NO.1: MR.SHAIK MUJAFAR SHAREEF, S/O.SK.ANSARVALI, W/AS. FOREMAN (O), E.NO.91005, M/S.SAGAR CEMENTS LTD., CHALLAGUNDLA ADDA ROAD, NEKARIKALLU (M), PALNADU DIST. R/O.D.NO.11-7-6, RAMIREDDYPET, NARASARAOPET.

OPPONENT NO.4: MR.MALLADI PRASAD, S/O.M.VENKATESWARA RAO, OCC.BUSINESS, R/O.NEAR HOSSANNA MANDIR, BURAMPET, NARASARAOPET.

OPPONENT NO.5: MR.UPPIRETLA SRINIVASA RAO, S/O.U.SUBBA RAO, W/AS. RECORD ASST., ZPH SCHOOL, PUSULURU (P), PEDANANDIPADU (M), GUNTUR DIST. R/O.D.NO.4-775, SNP AGRAHARAM, BAPATLA (P&M), BAPATLA DIST.

Please take notice that the above dispute is filed against Opponent Nos.1,4 and 5 of you and 2 others for recovery of Rs.3,27,729/- (Rupees THREE LAKHS TWENTY SEVEN THOUSAND SEVEN HUNDRED AND TWENTY NINE ONLY) and the same is posted to 4-01-2025 for the appearance of you i.e., Opponent Nos.1,4 and 5 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

NOTICE

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET DISPUTE NO.19/2024

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT

AND

MR.PALLAPU SIVAIAH AND OTHERS ...OPPONENTS

TO

OPPONENT NO.1: MR.PALLAPU SIVAIAH, S/O.P.NAGESWARA RAO, W/AS.A.R.CONSTABLE (URBAN), ST.NO.ARPC-4588, O/O.D.A.R.SP. OFFICE, GUNTUR. R/O.D.NO.1-11-8/5, NEAR JANDACHETTU, BARAMPET, NARASARAOPET. PALNADU DIST.

OPPONENT NO.5: MR.JAMPANI SAMBASIVA RAO, S/O.J.SATYANARAYANA, W/AS.POLICE CONSTABLE, ST.NO.ARPC4653, PLATOON-IV, SP OFFICE (URBAN), NEAR COLLECTORATE, GUNTUR. R/O.BACK SIDE OF KKR FUNCTION HALL, NAGARAMPALEM, GUNTUR.

Please take notice that the above dispute is filed against Opponent Nos.1 and 5 of you and 4 others for recovery of Rs.84,414/- (Rupees EIGHTY FOUR THOUSAND FOUR HUNDRED AND FOURTEEN ONLY) and the same is posted to 4-01-2025 for the appearance of you i.e., Opponent Nos.1 and 5 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET I.A. No.239/2024 IN DISPUTE NO.48/2024

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD.. NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ...PETITIONER/DISPUTANT

AND

MS.SK.M.SHAREEF AND OTHERS ...RESPONDENTS/OPPONENTS

TO

RESPONDENT/OPPONENT No.4

MR MALLADI PRASAD, S/O M.VENKATESWARA RAO, OCC. BUSINESS, R/O NEAR HOSANNA MANDIR, BURAMPET, NARASARAOPET.

పై నెంబర్ లో మీరు Respondent/ Opp No.4 అయి ఉన్నారు. శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పై నెంబరులో శ్రీ కోర్టు వారి నుండి ఎన్ని పర్యాయములు మీకు నోటీసులు పంపినను మీరు బుద్ధి పూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కనుక శ్రీ కోర్టువారు మీకు పేపర్ ప్రకటన ద్వారా నోటీసు ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. కనుక పై నెంబరు పిటిషన్ (IA.239/2024) ది.4-01-2025న వాయిదా అయి ఉన్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం 10:30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ వకీలు గారి ద్వారా గానీ పైకోర్టు వారి ఎదుట హాజరై పై నెంబరులో మీకు గల ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

SATTENAPALLE MUNICIPALITY: SATTENAPALLE

e - Procurement Short Tender Notice

Tender Notice No.22/2024-25/E1/SAPMPLTY, Dt. 17-12-2024

1	No. of works	03.00 Nos.
2	Total Value of Works	12.50 Lakhs
3	Bid Document Download Starting Date	18/12/2024 11:00 AM
4	Bid Document Download End Date	26/12/2024 1:00 PM
5	Last Date & Time for receipt of bids	26/12/2024 2:00 PM
6	Bid Opening Date	26/12/2024 3:00 PM

Further details can be seen @ e-Procurement market place at www.tender.apeprocurement.gov.in

Sd/- Commissioner,
SATTENAPALLE MUNICIPALITY
SATTENAPALLE

బిల్లుల భారాలు, స్మార్ట్ మీటర్లపై మరో విద్యుత్ ఉద్యమం



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విద్యుత్ అదనపు భారాలు, స్మార్ట్ మీటర్ల ప్రక్రియ నిలివేయకపోతే మరో విద్యుత్ పోరాటం తప్పదని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నాయకులు హెచ్చరించారు. ఈ మేరకు నరసరావుపేట పట్టణం బాలయ్య నగర్‌లో మంగళవారం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వాల మోసపూరిత విధానాలను వివరించడంతోపాటు విద్యుత్ బిల్లులను దహనంతో నిరసన తెలిపారు. ఐద్వా రాష్ట్ర నాయకులు గద్దె ఉమశ్రీ మాట్లాడుతూ విద్యుత్ విధానంలో గత ప్రభుత్వం అవలంబించిన అసంబద్ధ విధానాలను విమర్శించిన కూటమి విద్యుత్ బిల్లులను పెంచబోమని హామీనిచ్చిందని, అయితే ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ట్రూ అప్, సర్దుబాటు చార్జీల పేరిట అక్రమ వసూళ్లకు పాల్పడుతోందని విమర్శించారు. దళితులకు ఉచిత విద్యుత్ పథకానికి, వ్యవసాయ ఉచిత విద్యుత్ పథకాలకు మంగళం పాడేందుకు స్మార్ట్ మీటర్ల పేరిట రంగం సిద్ధం చేసిందన్నారు. పెరగని ఆదాయం, పెరిగిన ధరలతో అన్ని వర్గాల ప్రజలు అతలాకుతలం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ భారాలపై రాష్ట్ర వ్యాప్త ఉద్యమం తప్పదన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి జి.రజిని, నాయకులు ఎస్.దుర్గాబాయి, నాగమ్మ బాయ్ పాల్గొన్నారు.

పజాశక్తి-సత్తెనపల్లి

స్థానిక పాత బస్టాండ్‌లో విద్యుత్ వినియోగదారులతో కలిసి ఐద్వా నాయకులు బిల్లులను దహనం చేశారు. పట్టణ కార్యదర్శి ఎం.జ్యోతి మాట్లాడుతూ గత ప్రభుత్వ విద్యుత్ ఛార్జీలు పెంచినప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు బాదుడే బాదుడు అంటూ హోరెత్తించారని, అధికారంలోకి వచ్చి రాగానే రూ.18 వేల కోట్ల భారాలు



వేశారని విమర్శించారు. అదాని కంపెనీకి లాభాలు చేకూర్చే దానికోసమే స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని, ఆ స్మార్ట్ మీటర్ల ఖర్చు మొత్తం కూడా వినియోగదారుల పైన వేస్తారని అన్నారు. స్మార్ట్ మీటర్లు అమల్లోకి వస్తే రీఛార్జి చేయించుకోవాలని, బ్యాలెన్స్ అయిపోగానే మళ్లీ రీచార్జ్ చేయించుకుంటేనే కరెంటు వస్తుందని చెప్పారు. ఈ విధానాలపై ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని, అందులో భాగంగా గురువారం పట్టణంలోని జరిగే నిరసన ప్రదర్శనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐద్వా పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రజిని, నాయకులు జి.ఉమశ్రీ, ఐ.అరుణ, టి.లక్ష్మి ప్రసన్న, అరుణ, ఐ.రామకోటమ్మ, లాల్ బి, రమణ పాల్గొన్నారు.

వ్యాపారుల కుమ్మక్కుతోనే మిర్చికి తక్కువ ధర

ప్రభుత్వం కలుగజేసుకుని రైతులను ఆదుకోవాలి : రైతు సంఘం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : మిర్చి రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులోని సంఘం కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ధరల పతనం వల్ల రైతులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారని, మిర్చికి డిమాండ్ ఉన్నప్పటికీ యార్డులో ఎగుమతి దారులు, కమీషన్ వ్యాపారులు కుమ్మక్కై ధర పెరగనీయడం లేదని విమర్శించారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని ధర నిర్ణయించి దళారి వ్యవస్థను అదుపు చేసి రైతులకు అండగా నిలవాలన్నారు. కొందరు వ్యాపారులకు కోల్డ్‌స్టోరేజ్‌లు ఉండడంతో వాటిని నింపుకోవటానికి మార్కెట్లో ధర పెరగనీయకపోవడంతో చేసేదిలేక రైతులు కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వ చేసేందుకు మొగ్గు చూపుతున్నారన్నారు. ఈనాం పద్ధతి అమల్లో ఉన్న బిడ్డింగ్‌లో పోటీ కనిపించదని, ఎగుమతి వ్యాపారే బిడ్డింగ్‌లో పాల్గొంటాడని, ఒకవేళ రెండు బిడ్లు దాఖలైనా, అవి రెండూ కూడా ఒకే ఎగుమతిదారుడివి కావడంవల్ల రైతులకు మద్దతు ధర రావడం లేదని అన్నారు. ఎన్నికలకు ముందు ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి, రైతులందరికీ మద్దతు ధరలు అందిస్తామని కూటమి హామీనిచ్చిందని గుర్తు చేశారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుల సంక్షేమానికి కృషి చేస్తామని చెబుతున్న ప్రభుత్వం మాటలకే పరిమితం అయిందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించాలని, రైతుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని కోరారు.



పాఠశాల బస్సు డ్రైవర్లతో ఎంఇఒ సమావేశం


ప్రజాశక్తి -దాచేపల్లి : ప్రైవేటు పాఠశాలలు నిబంధనలు పాటించకపోతే చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని మండల విద్యాధికారి పినాకపాణి హెచ్చరించారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ప్రైవేటు స్కూలు యాజమాన్యం, స్కూల్ బస్సు డ్రైవర్లతో ఆయన సమావేశమయ్యారు. విద్యా ర్థుల భద్రతను దృష్టిలో పెట్టుకొని డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని, యాజమాన్యం కూడా బస్సు డ్రైవర్లను ఎప్పటిక ప్పుడు పరిశీలిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

వాలీబాల్ జాతీయ స్థాయి పోటీలకు ఎన్ఇసి విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : జెఎన్‌టియుకె కాకినాడ పరిధిలోని ఇంజినీరింగ్ కళాశాల యువ క్రీడాకారులకు తమ కళాశాల వేదిక కావడం గర్వంగా ఉందని ఎన్ఇసి కళాశాల చైర్మన్ మిట్టపల్లి కోటేశ్వరరావు అన్నారు. తమ కళాశాలలో ఈ నెల 8,9 తేదీలలో జె.ఎన్.టి.యు.కె - దక్షిణ కేంద్ర జోన్ వాలీబాల్ టోర్నమెంట్, ఎంపికలకు నిర్వహించిన పోటీల్లో తమ కళాశాలకు చెందిన 12 మంది ప్రతిభ చాటి జోనల్ పోటీలకు ఎంపికయ్యారని చెప్పారు. తిరువనంతపురం కేరళ విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న ప్రతిష్టాత్మక దక్షిణ జోన్ ఇంటర్- యూనివర్శిటీ వాలీబాల్ (పురుషులు) ఛాంపియన్‌షిప్ 2024-25 పోటీల్లో వీరు పాల్గొంటారని చెప్పారు. ఎంపికైన వారిని కళాశాల సెక్రటరీ మిట్టపల్లి రమేష్‌బాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ సోము వెంకటేశ్వర్లు, పీడీ కృష్ణారెడ్డి, ఆంజనేయులు, విజయకుమార్ అభినందించారు.



ప్రణాళికలు రూపొందిస్తే నిధులు తెప్పిస్తా : ఎమ్మెల్యే



ఎన్నికైన వారిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని జానపాడు రోడ్డు వద్ద శుభమస్తు కళ్యాణ మండపంలో సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించారు. డిసి3 ఛైర్మన్‌గా పులుకూరి కాంతారావు, వైస్ ఛైర్మన్‌గా ఆకూరి వెంకట్‌రెడ్డి ఎన్నికయ్యారు. డిసి2 ఛైర్మన్‌గా యాగంటి రామారావు, వైస్ ఛైర్మన్‌గా చావ్లా రామారావు, డిసి5కు ఛైర్మన్‌గా గండికోట వెంకటేశ్వర్లు, వైస్ ఛైర్మన్‌గా భవిరిశెట్టి శివన్నారయణ, డిసి6 ఛైర్మన్‌గా బలరాం భాస్కర్‌రావు, వైస్ ఛైర్మన్‌గా చినవెంకట్‌రెడ్డి ఎన్నికయ్యారు. నియోజకవర్గంలో 4డిసి ఛైర్మన్‌లు, 37 సాగు నీటి సంఘాల ఎన్నికలు జరిగాయి. ఎన్నికైన వారిని అభినందిస్తూ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ గురజాల నియోజకవర్గంలో 2 లక్షల ఎకరాలు ఉన్నాయని, గత ప్రభుత్వంలో కాలువలు పనులు జరగలేదని, తాము అధికారంలోకి వచ్చాక సొంత నిధులతో పూడిక తీయించామని చెప్పారు. చివరి భూముల వరకు నీరు అందేలా చూడటమే లక్ష్యమన్నారు. సంక్రాంతి నుండి పరిపాలన టాప్‌గేరులో నడుస్తుందన్నారు. ప్రతి గ్రామానికి, పట్టణానికి నాయకులు కమిటిలుగా ఏర్పడి అభివృద్ధికి ప్రణాళిక ఏర్పాటు చేస్తే అందుకు కావాల్సిన నిధులు కేటాయించేలా తాను చూస్తానని చెప్పారు. త్వరలో నిర్వహించబోయే స్థానిక సంస్థల ఎన్నికలు మరియు సొసైటి ఎన్నికలు, మార్కెట్ యర్డు పదవులకు అందరూ కలిసి కృషి చేయాలన్నారు.

ఆర్టీసీ బస్సులు ప్రారంభం

ఇదిలా ఉండగా పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సులను ఎమ్మెల్యే ప్రారంభించారు. పిడుగురాళ్ల నుండి విజయవాడకు నూతనంగా ఏర్పాటు చేసిన సూపర్ లగ్జరీ సర్వీస్‌ను, పిడుగురాళ్ల నుండి గుంటూరు, పిడుగురాళ్ళ నుండి వినుకొండకు ఏర్పాటు చేసిన రెండు పల్లెవెలుగు సర్వీస్‌లను ఎమ్మెల్యే ప్రారంభించారు.



డిబిటి విధానంలోనే ఎరువుల విక్రయం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

డిబిటి (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్) విధానంలోనే ఎరువులు విక్రయించాలని, లేకుంటే లైసెన్స్ రద్దు చేస్తామని ఎడిఎ వై.శివశంకరరెడి హెచ్చరించారు. ఈ మేరకు పలు దుకాణాలను ఆయన మంగళవారం తనిఖీ చేశారు. రైతులు ఎరువులు కొన్న వెంటనే విధిగా ఈ-పాస్. మిషన్ ద్వారా బయోమెట్రిక్ వేయించాలన్నారు. దీనిద్వారా మాత్రమే ఎరువుల కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం రాయితీ అందిస్తుందని చెప్పారు. ఎరువులు అమ్మిన తర్వాత డిబిటి చేయకపోవడం వల్ల స్టాకులు భౌతికంగా కనిపించి ఎరువుల సరఫరాలో ఇబ్బందులు వస్తున్నాయని చెప్పారు. డీలర్ల వద్ద వంద రోజులకు మించి అమ్మకాలు జరగని, లేదా అమ్మకాలు జరిగి డిబిటిలో నమోదు చేయని ఎరువులు మధ్య వ్యత్యాసాన్ని పరిశీలించడం, ఉద్దేశపూర్వకముగా డిబిటి జరగని షాపులపై చట్ట పరమైన చర్యలు చేపట్టడానికి వ్యవసాయ కమిషనరేట్ రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు చేపడుతోందని తెలిపారు.

రెవెన్యూ సమస్యల తక్షణ పరిష్కారానికి సదస్సులు : కలెక్టర్



రెవెన్యూ సదస్సు నిర్వహణను పరిశీలిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పిలుపునిచ్చారు. నరసరావుపేట మండలం పెద్దిరెడ్డిపాలెంలో మంగళవారం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రెవెన్యూ సంబంధిత సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ఈ రెవెన్యూ సదస్సులు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. అంగన్వాడీ సెంటర్‌లో చిన్నారులకు అందించే పౌష్టికాహారం తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం నాణ్యత, బోధన విధానం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మధ్యాహ్న భోజన పథకాన్ని అందిస్తున్నారా వివరాలు సేకరించారు. విద్యార్థులతో మాట్లాడారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మధులత, తహశీల్దార్ వేణుగోపాలరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నాదెండ్ల

మండలంలోని తూబాడులో సదస్సు నిర్వహించగా డిఆర్ఒ పాల్గొన్నారు. పట్టాదారు పాస్‌పుస్తకాల కోసం 16 అర్జీలు, సర్వే కోసం 16 అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో తహశీల్దార్ రమణ, డిటి ధనలక్ష్మి పాల్గొన్నారు.

ఆ భూములను వ్యవసాయ పేద రైతులకు కేటాయించండి : వ్యవసాయ కార్మిక సంఘం

ప్రజాశక్తి - అచ్చంపేట

వ్యవసాయ భూమిలేని నిరుపేద రైతులకు వ్యవసాయ సాగుభూమి కేటాయించాలని వ్యవసాయ



కార్మిక సంఘ మండల కార్యదర్శి కత్తుల గోపికృష్ణారెడ్డి కోరారు. ఈ మేరకు అచ్చంపేట మండల పరిధిలోని చింతపల్లిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ శ్రీనివాస్ యాదవ్‌కు వినతిపత్రం ఇచ్చారు. పుట్లగూడెం, చింతపల్లి, చెరుకుంపాలెం, గ్రామాల్లో అసైన్డ్ భూములపై కత్తుల గోపికృష్ణారెడ్డి వివరించారు. ఆ భూమిని సర్వే చేయించి పేద రైతులకు కేటాయించాలన్నారు. చెరుకుంపాలేనికి చెందిన సానికొమ్మ వేదాద్రి, నాగరాజు, కృష్ణ, బి.గంగమ్మ, శారద, సీతామహాలక్ష్మి, కె.నాగసంధ్య, నరసమ్మ, జయమ్మ, కె.తిరుపతమ్మకు వ్యవసాయ భూములు కేటాయించాలంటూ కోరారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి-తాడేపల్లి

అదానీ కంపెనీతో ఒప్పందాలు రద్దు చేసుకోవాలని పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు బిగించవద్దని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు కోరారు. మంగళవారం సాయంత్రం తాడేపల్లి బోస్ బొమ్మ సెంటర్లో కరెంట్ బిల్లులను సిపిఎం ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో రామారావు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని తుంగలో తొక్కి దొంగ చాటుగా స్మార్ట్ మీటర్లు బిగిస్తోందని విమర్శించారు. 2000 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో టిడిపి అధికారంలో ఉన్న సమయంలో బషీరాబాద్ జరిగిన విద్యుత్ ఉద్యమాన్ని ఒక్కసారి ముఖ్యమంత్రి మననం చేసుకుంటే మంచిదని సూచించారు. గత వైసిపి ప్రభుత్వం 45 వేల కోట్ల రూపాయలు కరెంటు చార్జీలు పెంచితే ,కొత్తగా అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం ఆరు నెలల్లోనే 16 వేల కోట్ల రూపాయలు భారాలు వేసిందని దుయ్య బట్టారు. ఎంచిన విద్యుత్ చార్జీలు తగ్గించకపోతే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బోరుగా వెంకటేశ్వర్లు, నాయకులు దొంతి రెడ్డి శ్రీనివాస్ కుమారి, కొట్టి కరుణాకర్ రావు, కె మేరీ, గంజి శ్రీనివాసరావు, బి గోపిరెడ్డి, సుశీల, ఎల్ సత్యం, ఎండి బాబ్జి, చింత శ్రీరామ్, పి నాగేశ్వరరావు, పి కష్ణ, ఎస్ వెంకట్ నారాయణ, ప్రసాద్, కే బాలు తదితరులు పాల్గొన్నారు. తాడేపల్లి కొత్తూరులో పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, స్మా ర్ట్ మీటర్లు రద్దు చేయాలని విద్యుత్ బిల్లులను దహనం చేశారు.

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కూటమి ప్రభుత్వం ప్రజలపై వేసే అదనపు బారాల విద్యుత్ బిల్లులను రద్దు చేయాలని, సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లెకృష్ణ అన్నారు. ఎంటిఎంసీ పరిధిలోని గుండి మెడ గ్రామంలో విద్యుత్ బిల్లుల దహన కార్యక్రమాన్ని సిపిఎం శ్రేణులు నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం తాడేపల్లి మండల నాయకులు నాగ పోగు విజయరాజు, దావీదు, శ్రీను, నరసింహారావు, బాలబ్బాయి, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -పెదకాకాని

సుందరయ్య కాలనీ సిపిఎం కార్యాలయం నుండి 16వ నెంబరు జాతీయ రహదారి పక్క సర్వీస్ రోడ్డు వరకి నిరసన ప్రదర్శన నిర్వహించిన అనంతరం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలోట్రూ అప్ చార్జీల పేరుతో ఆదనపు చార్జీలను రద్దుచేయాలని కోరుతూ విద్యుత్ బిల్లు కాపీలను తగులబెట్టారు.కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ నన్నపనేని శివాజీ, బురదగుంట సాంబయ్య కుక్కల చిన్న రాఘవయ్య ఆముదాల నాగేశ్వరరావు జెట్టి రాజ్యలక్ష్మి ఎం వెంకాయమ్మ జి జానకి ఆర్ మల్లేశ్వరి జి అంజలి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి -తాడికొండ

తాడికొండలో పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ బిల్లులను తగులబెట్టారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు చింతల భాస్కర్ రావు నాయకులు బాణావత్ భద్రయ్య, జోజి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన ఎన్నికల ప్రచారం లో మేము అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు తగ్గిస్తామని చెప్పిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే 2022 నుండి 2024 వరకు ప్రజలు వాడుకున్న కరెంటు చార్జీలు వసూలు పేరుతో 15 వేల కోట్ల రూపాయల బారాలను నిరసిస్తూ మంగళవారం మంగళగిరి పట్టణంలోని రత్నాల చెరువు లో సిపిఎం ఆధ్వర్యంలో, మెయిన్ బజార్లో సిఐటియు ఆధ్వర్యంలో, ఒకటో వార్డులో సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ బిల్లుల దహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు జె వి రాఘవులు, పి బాలకృష్ణ, సిపిఎం మంగళగిరి పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉండగా కరెంటు చార్జీలకు వ్యతిరేకంగా బాదుడే బాదుడు అని పెద్ద ఎత్తున ప్రచారం చేసి గొడవ చేసిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ బాటలోనే నడవడం సిగ్గుచేటని అన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల కు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని భవిష్యత్తులో కరెంటు చార్జీలు తగ్గించి విధంగా జరిగే పోరాటాలలో ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు ఎం శివచంద్రరావు, సిపిఎం స్థానిక నాయకులు జె శివ బాగున్నారాయణ, కే వెంకటేశ్వరరావు, జి దుర్గాప్రసాద్, బి స్వామినాథ, జే భార్గవ, పి ఆదినారాయణ, కే కుమారి, ఎం లక్ష్మి, సిఐటియు నాయకులు టీ వెంకటేశ్వరరావు, ఎం సీతారామయ్య, టి రామారావు, సుబ్బారావు, సుబ్రహ్మణ్యం, ఒకటో వార్డులో సిపిఎం నాయకులు కే నాగేశ్వరరావు, కే వెంకటేశ్వర్లు, కే రమేష్ పాల్గొన్నారు.


తాడేపల్లిలో విద్యుత్ బిల్లుల దహనంలో పాశం రామారావు తదితరులు


ఆత్మకూరులో


కాజలో


మంగళగిరిలో




పెదకాకానిలో


తాడికొండలో


గుంటూరు వెంకటాద్రిపేటలో

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

పెంచిన విద్యుత్ సర్ చార్జీలను ఉపసంహరించుకోవాలని కోరుతూ నిడమర్రు గ్రామంలో విద్యుత్ బిల్లుల దహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ నాయకులు ఎం భాగ్యరాజు , కే వీరయ్య, కరుణాకర్ నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


ప్రభుత్వం విద్యుత్ బిల్లులో ట్రూఅప్ చార్జీలు సర్దుబాటు చార్జీలతో ప్రజలపై భారాలకు వ్యతిరేకంగా ఆత్మకూరు గ్రామంలోని ప్రజలు కరెంటు బిల్లును దగ్ధం చేస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు ప్రసంగించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వుద్దంటి దుర్గారావు అజయ్ రాంబాబు జనార్దనరావు సీతారామాంజనేయులు రామారావు బాబ్జి సురేష్ సుజాత లక్ష్మీ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మంగళగిరి మండలం ఖాజా గ్రామంలో వెంకటరెడ్డి పాలెం ముందు పెంచిన విద్యుత్ బిల్లులను తగ్గించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. విద్యుత్ బిల్లును దగ్ధం చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో భీమిరెడ్డి కోటేశ్వరి, సింహాద్రి సుమ, శిరీష, విజయలక్ష్మి, సామ్రాజ్యం, సీతారావమ్మ, తమ్మా ప్రసాద్ రెడ్డి, తులసి, మాసమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు

విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించటాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక వెంకటాద్రి పేటలో సిఐటియు, ఐద్వా, ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో స్థానిక ప్రజలతో కలిసి విద్యుత్ బిల్లులు దగ్ధం చేశారు.కార్యక్రమంలో సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు, ఐద్వా నగర అధ్యక్షులు గుంటుపల్లి రమణ నాగేశ్వరి, రోజమ్మ ప్రభావతి, ఫాతిమా స్థానికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు : పెదనందిపాడు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు పాత బస్టాండ్ సెంటర్లో నిరసన, విద్యుత్ బిల్లుల దహనం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు, సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు ప్రజానాట్యమండలి నాయకులు దేవరకొండ శ్రీనివాసరావు విద్యుత్ చార్జీల భారం పై పాట పాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ముద్దన వెంకటేశ్వర్లు,పి భువనేశ్వరి, మర్రి లక్ష్మి, షేక్ షమీ తదితరులు పాల్గొన్నారు.


నిడమర్రు


పెదనందిపాడు


గుండిమెడలో

పండగ రోజుల్లోనూ పస్తులా...

పెండింగ్ జీతం చెల్లించాలని నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి - తుళ్లూరు

క్రిస్టమస్ పండుగ నేపథ్యంలో అసెంబ్లీ, సచివాలయం కార్మికులకు తక్షణమే పెండింగ్ జీతం చెల్లించాలని సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్ష, కార్యదర్శి ఎం రవి, ఎం భాగ్యరాజు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం అసెంబ్లీ దగ్గర నుండి మల్కాపురం వరకు కార్మికులు ప్రదర్శన జరిపారు.ఈ సందర్భంగా రవి, భాగ్యరాజ్ మాట్లాడుతూ, అసెంబ్లీ, సచివాలయంలో పనిచేసే హౌస్ కీపింగ్ కార్మికుల్లో ఎక్కువమంది క్రిస్టమస్ పండగ చేసుకునే కార్మికులు ఉన్నారని, పండగ దగ్గరకు వస్తున్నా ఇప్పటికీ జీతాలు ఇవ్వకపోతే కార్మికులు ఏ విధంగా పండగ చేసుకోవాలని అన్నారు. అసెంబ్లీ జరిగే సమయాల్లో కార్మికుల చేత వెట్టిచాకిరీ చేయిస్తూ కనీసం పండగకి కూడా జీతాలు ఇవ్వకపోతే కార్మికులు ఏ భరోసాతో పనిచేయగలరని ప్రశ్నించారు.వెంటనే నవంబర్ నెల జీతాన్ని విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

రోడ్డు పేరుతో ఇళ్లు తొలగించొద్దని వినతి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఎర్రబాలెంలోని ఈ 11 రోడ్లో ఇళ్లు పోకుండా ఏలైన్మెంట్ను మార్పులు చేయాలని బాధితులు మంగళవారం సిపిఎం నాయకులతో కలసి ఉండవల్లిలోని మంత్రి లోకేష్కు అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా ఎం రవి మాట్లాడుతు అధికారులు ఈ 11 రోడ్డు కొరకు సర్వే చేసి మార్కింగ్ ఇచ్చిన ప్రాంతంలో పేదల నివసిస్తున్న వందలాది ఇళ్లతో పాటు దళితుల స్మశాన స్థలం సైతం పోతుందని, ఇల్లు, స్మశాన స్థలం పోకుండా రోడ్డు ఏలైన్మెంట్ మార్పులు చేయాలని మంత్రి లోకేష్ కు విజ్ఞప్తి చేసినట్లుగా ఆయన తెలిపారు. పేదల ఇల్లు తొలగించకుండానే ప్రత్యామ్నాయంగా కొండపై రోడ్డు వేసేందుకు కావాల్సినంత స్థలం ఉందని, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ తో మాట్లాడి ఆ స్థలం గుండా రోడ్డు నిర్మాణం చేపట్టి, పేదల ఇళ్లు పోకుండా చర్యలు తీసుకోవాలని మంత్రికి విజ్ఞప్తి చేసినట్లుగా రవి తెలిపారు. 50 సంవత్సరాల నుండి అనేక కష్ట నష్టాలకు ఓర్చి కొండ దిగువున ఇల్లు నిర్మించుకుని ఉంటున్న పేదల ఇళ్లకు పట్టాలిస్తామని ఇటీవలనే సర్వే నిర్వహించారని, సిమెంట్ రోడ్డులు కూడా శాంక్షన్ చేసి, రోడ్డు పనులు ప్రారంభించారని, ఈ నేపథ్యంలో హఠాత్తుగా ఈ 11 రోడ్డు పేరుతో ఇల్లు తొలగింపుకు మార్కింగ్ చేయడంతో ఇళ్ల పట్టాలొస్తాయనే సంతోషం పేదల్లో ఆవిరి అయిపోయిందని, ఇల్లు తొలగిస్తే తమ పరిస్థితి ఏంటి అని భయాందోళన లకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా పేదలకు సత్వరం ఇళ్లపట్టాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని వారికి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సాలి నరేష్, సాగర్, శ్రీనివాసరావు, యేసు దయమ్మ, సిపిఎం నాయకులు అత్తలూరి వీర వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

పలు సమస్యలపై సిపిఎం వినతి

ప్రజాశక్తి-తాడేపల్లి

మంగళవారం ఎం.టి.ఎం.సి మున్సిపల్ తాడేపల్లి జోనల్ కార్యాలయంలో జరిగిన రెవెన్యూ సదస్సులో పలు సమస్యలపై సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు అధికారులకు వినతి పత్రం అందజేశా రు. తాడేపల్లి కొండ చుట్టూ ప్రాంతంలో ఉన్న పేదల ఇళ్లకు ఎక్కడ ఉన్న వారికి అక్కడే రెగ్యులైజేషన్ జెసి పట్టాలు ఇవ్వాలని కోరారు. రైల్వే, పిడబ్ల్యుడి పోరంబోకు, కొండ పోరంబోకు, స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఏడు సంవత్సరాల క్రితం పుష్కరాల సందర్భంగా ఇల్లు తొలగించిన 284 మందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, మహానాడు, సుందరయ్య నగర్ ప్రాంతాల్లో పిడబ్ల్యుడి స్థలాలను రెగ్యులైజేషన్ చేసి పట్టాలి ఇవ్వాలని, కృష్ణా నదికి రిటైనింగ్ వాల్ నిర్మించాలని, పుష్కర కాలనీలో ఉంటున్న వారికి శాశ్వత ఇంటి స్థలాలు కేటాయించాలని, కొత్తూరు ప్యారి కంపెనీ ఆవరణలో ఉంటున్న వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తదితర డిమాండ్లతో సిపిఎం అధికారులను కోరింది. ఆమెరకు వివిధ ప్రాంతాల నుండి బాధితులుతరలివచ్చి వేరువేరుగా తమ తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రిజ్వాన్, ఆర్ ఐ కె వేదాంతరావు, విఆర్ఓ ఇన్నయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి బోరుగ వెంకటేశ్వర్లు, నాయకులు కొట్టే కరుణాకర్ రావు, కే మేరీ, ఎస్ కే భాష, గంజి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కేలి వెంకటేశ్వరరావు, దొంతి రెడ్డి సాంబిరెడ్డి, దార దాసు, మాజీ కౌన్సిలర్ నిర్మల, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైతులు బీమా ప్రీమియం చెల్లించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
పంటల బీమా పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, దీనిపై వారికి అవగాహన కల్పించాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. రబీ 2024-25 వ్యవసాయ సీజన్‌లో పంటల బీమా పథకానికి సంబంధించి జిల్లాస్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించారు. అధ్యక్షత వహించిన కలెక్టర్ మాట్లాడుతూ వరి సాగు చేస్తున్న రైతులు ఎకరాకు రూ.630 చెల్లించి పంటల బీమా పథకంలో నమోదు చేసుకోవాలన్నారు. పంట రుణం తీసుకున్న రైతులు నోటిపై చేయబడిన వరి పంటకు బీమా ప్రీమియం ఈ నెల 30 లోగా చెల్లించకుంటే ఈ నెల 31 లోగా రుణం పొందిన బ్యాంక్‌కు ధ్రువీకరణ పత్రం అందజేయాల్సి ఉంటుందని చెప్పారు. దీనిపై రైతులకు గ్రామ స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించాలని డిఎల్‌ఎంసి సభ్యులను, ఫ్యూచర్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులను కలెక్టర్ ఆదేశించారు. రబీలో ఇప్పటి వరకు 15 వేల ఎకరాల్లో వరి సాగు చేశారని, గడువులోగా రైతులను బీమా సొమ్ము చెల్లించి ప్రయోజనం పొందాలని సూచించారు. గత 5 ఏళ్ల నుండి జిల్లాలో మొక్కజొన్న 21990 ఎకరాలు, శనగ 32270 ఎకరాల సగటు విస్తీర్ణం సాగు చేశారన్నారు. గ్రామ స్థాయిలో రైతులకు ప్రయోజనం కల్పించేందుకు ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం కింద మొక్కజొన్న, శనగ రబీ సీజన్ కు పల్నాడు జిల్లాలో నోటిఫై చేయాలని ప్రతిపాదనను డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ నివేదిక సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళి, ఎల్‌డిఎం రాంప్రసాద్, జి.శ్రీనివాస్, డిహెచ్‌ఓ సిహెచ్ వి.రమణారెడ్డి, ఎన్‌ఎస్పి ఏఈ ఎస్.మణిదీప్ పాల్గొన్నారు.


వ్యవసాయాధికారితో మాట్లాడుతున్న కలెక్టర్

అథ్లెటిక్స్‌లో 'ధనలక్ష్మి' విద్యార్థులకు పతకాలు

ప్రజాశక్తి-ఈపూరు
ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఈనెల 13, 14, 15 తేదీల్లో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో ఎ.ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థులు పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకటరావు మంగళవారం తెలిపారు. డెకాత్లన్ పోటీలలో కె.అభినయ్ రెండవ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించగా, జావలిన్ త్రోలో కె.వెంకటేశ్వరి మూడో స్థానంలో నిలిచి బ్రాంజ్ మెడల్, డెకాత్లన్ పోటీల్లో ఎస్.బాల సుబ్రహ్మణ్యం మూడో స్థానంలో నిలిచి బ్రాంజ్ మెడల్ సాధించినట్లు చెప్పారు.

వర్సిటీ హాకీ జట్టుకు లక్ష్మీసౌజన్య ఎంపిక



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగిన అంతర్ కళాశాలల హాకీ పోటీల్లో తమ కళాశాల విద్యార్థిని కె.లక్ష్మీసౌజన్య ప్రతిభ కనబరిచి సౌత్ జోన్ హాకీ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకటరావు మంగళవారం తెలిపారు. తమిళనాడు యూనివర్సిటీలో జరిగే హాకీ పోటీలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జట్టుకు సౌజన్య ప్రాతినిధ్యం వహించనున్నట్లు చెప్పారు. వీరిని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎం.రామశేషగిరిరావు, అధ్యాపకులు ఆర్.బలరాం నాయక్, సిహెచ్ అరవింద్, కె.వంశీ అభినందించారు.



డాక్టర్ వెంకటరామిరెడ్డికి సన్మానం

ప్రజాశక్తి- మాచర్ల రూరల్ : విజయపురిసౌత్‌లోని ఏపీఆర్డీసీ డిగ్రీ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేస్తున్న గుత్తికొండ వెంకటరామిరెడ్డికి అల్వార్ ఎస్సార్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఈ సందర్భంగా ఆయన్ను మదర్ థెరిస్సా సేవా సమితి సభ్యులు పట్టణంలోని మదర్ థెరిస్సా కార్యాలయంలో మంగళవారం సన్మానించారు. జక్కిరెడ్డి మల్లిరెడ్డి, ప్రముఖ లాయర్ చిలమకూరి నాగిరెడ్డి, సేవాసమితి ప్రెసిడెంట్ గాదె కిరీటిరెడ్డి, ప్రధానకార్యదర్శి మోర భాస్కర్‌రెడ్డి, జె.శ్రీనివాస రావు, లాయర్ అందుగుల బాలకోటి పాల్గొన్నారు.



రొంపిచర్లలో ఘనంగా సెమీక్రిస్మస్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : రొంపిచర్ల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సోమవారం టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో 'సెమీక్రిస్మస్' వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, లిడ్ క్యాప్ చైర్మన్ పి.మాణిక్యరావు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. మాజీ ఎంపిపి ఎం.రామారావు, టిడిపి మండల అధ్యక్షుడు పి.జగ్గయ్య, నాయకులు వి.వెంకట కిషోర్, ఎస్.రామ్మూర్తి, జి.సురేష్, ఎం.జాహ్నవి, పాస్టర్లు పాల్గొన్నారు.

వృద్ధురాలు కనబడటం లేదని ఫిర్యాదు




ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : రొంపిచర్ల మండలం పరగటిచర్లకు చెందిన గుడిపూడి రామతులశమ్మ కనబడటం లేదని ఆమె కుటుంబ సభ్యులు మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు. రామతులశమ్మ మతిస్థిమితం లేక కొద్ది రోజుల క్రితం ఇంటినుండి వెళ్ళిపోయారన్నారు. ఆచూకీ తెలిసిన వారు 9440696247, 9676133187 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే


సీనియర్ పెన్షనర్లను సత్కరిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

ప్రజాశక్తి- మాచర్ల
రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. స్థానిక పెన్షనర్ల కార్యాలయంలో పెన్షనర్ల డేను మంగళవారం నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వం పెన్షనర్లకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఇటీవల కమ్యూటేషన్ ఆఫ్ పెన్షన్ రికవరీని తగ్గించటానికి కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారని, కోర్టు తీర్పునకు అనుగుణంగా ప్రభుత్వం పెన్షనర్ల పట్ల సానుకూలంగా స్పందించి, 135 నెలలు కమ్యూటేషన్ రికవరీ పూర్తి చేసుకున్న పెన్షనర్లు అందరికీ రికవరీని నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. సంఘం అధ్యక్షులు నందా నరసింహయ్య మాట్లాడుతూ క్వాంటం ఆఫ్ పెన్షన్ ద్వారా పెన్షనర్లకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ డి.ఎస్ నకరా పెన్షనర్లు చేసిన సేవలు మరువలేనియని కొనియాడారు. ఈ సందర్భంగా పెన్షనర్లకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 75 ఏళ్లు దాటిన వారిని సత్కరించారు. మునిసిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, అసోసియేట్ అధ్యక్షుడు మల్లిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రయ్య, ట్రెజరర్ గాలిబ్, జాయింట్ సెక్రెటరీ గౌస్, రిటైర్డ్ డిప్యూటీ డిఈవో గాదె రామకృష్ణారావు, డాక్టర్ వెంకటేశ్వరరావు, రామనాథశర్మ, హుస్సేన్, రంగోజీరావు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-చిలకలూరిపేట : స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ హాల్‌లో పెన్షనర్స్‌డే నిర్వహించగా ముఖ్య అతిథిగా చిలకలూరిపేట మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నెల్లూరు సదాశివరావు హాజరయ్యారు. 75 ఏళ్లు పూర్తి చేసుకున్న పెన్షనర్లను సత్కరించారు. టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు నాగభూషణం, మాధవరెడ్డి, కె.మురళీధర్ రావు, బి.నాగేశ్వరరావు, జి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

చాగంటివారిపాలెం ఊర చెరువుకు రేపు వేలం

ప్రజాశక్తి-ముప్పాళ్ల : మండలంలోని చాగంటివారిపాలెం ఊర చెరువులో చేపలు పెంచి పట్టుకునేందుకు రెండేళ్ల కాలానికి వేలం నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి శివపార్వతి మంగళవారం తెలిపారు. గురువారం మధ్యాహ్నం 3 గంటలకు చాగంటివారిపాలెం సచివాలయం వద్ద వేలం ఉంటుందని, పాల్గొనదలచిన వారు అదే రోజు మధ్యాహ్నం 12 గంటల గంటలలోపు గ్రామ సచివాలయం వద్ద రూ.50 వేల డిపాజిట్ చేసి రశీదు పొందాలని సూచించారు.



సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ

ప్రజాశక్తి - వెల్దుర్తి
సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు - స్థానికీకరణ అనే అంశంపై రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీ రాజ్ శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 16 నుండి 19వ తేదీ వరకు మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. వెల్దుర్తి మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో జరిగిన శిక్షణలో పలు అంశాలపై మండల స్థాయి అధికారులకు, పంచాయతీ సర్పంచులకు, కార్యదర్శులకు రిసోర్స్ పర్సన్‌లు, శిక్షణిచ్చారు. కార్యక్రమంలో ఎంపిడిఒ డి.ప్రసాదరావు, ఈవోపీఆర్డీ డి.మకట్‌లాల్, ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి, ట్రైనర్ టి.శ్రీనివాసరావు, డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్
నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్దిదారులకు మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మంగళవారం పంపిణీ చేశారు. అబ్బూరుకు చెందిన యాదలాపురపు అనూషకు రూ.1,48,952, గుజ్జర్లపూడికి చెందిన గంగూరు మధుసూదన్‌రావుకు రూ.1,46,075, నకరికల్లుకు చెందిన తిరుమలశెట్టి వెంకయ్యకు రూ.1,26,990, ముప్పాళ్ల మండలం గోళ్ళపాడుకు చెందిన చింకా నాగేంద్రకు రూ.1,03,926 చొప్పున చెక్కులను అందించారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

డిస్ట్రిబ్యూటరీ కమిటీలు ఏకగ్రీవం

ప్రజాశక్తి -సత్తెనపల్లి రూరల్
సత్తెనపల్లి నియోజక వర్గంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. సత్తెనపల్లి ఎన్ఎస్పి కార్యాలయంలో మంగళవారం డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు ఎన్నికలు నిర్వహించారు. నకరికల్లు డీసికి నకరికల్లు సబ్ డివిజన్ కార్యాలయంలో, ముప్పాళ్ల సత్తెనపల్లి డీసీలకు సత్తెనపల్లి ఎన్ఎస్పీ కార్యాలయంలో ఎన్నికలు నిర్వహించారు. నకరికల్లు డిసి 10 డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులుగా సత్తెనపల్లి మండలం కట్టమూరు సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు చెన్నుమల్లు మోహన్‌బాబు, ఉపాధ్యక్షులుగా పాకాలపాడు-1 సాగునీటి సంఘం అధ్యక్షుడు కాల్వపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఎన్నికయ్యారు. ముప్పాళ్ల డిసి 11 డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులుగా మాదల-1 సాగునీటి సంఘం అధ్యక్షులు గోగినేని కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా ధూళిపాళ్ల-2 నీటి సంఘం అధ్యక్షుడు బైరపనేని తిరుపతిరావును ఎన్నుకున్నారు. సత్తెనపల్లి డీసీ 12 డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులుగా లక్కరాజు గార్లపాడు సాగునీటి అధ్యక్షులు గుంటూరు రమేష్, ఉపాధ్యక్షులుగా ఫిరంగిపురం మండలం పొనుగుపాడు నీటి సంఘం అధ్యక్షులు ఆర్.చంద్రమౌళి ఎన్నికయ్యారు. ఎన్నికైన వారికి అధికారులు ధ్రువపత్రాలివ్వగా, టిడిపి శ్రేణులు అభినందించాయి. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఎ.అమరేశ్వరరావు, నాయకులు కె.సుబ్బారావు, వై.రామస్వామి, ఎం.రామచంద్రరావు, ఎం.భాస్కర్ పాల్గొన్నారు.


గుంటూరు రమేష్


చెన్నుమల్లు మోహన్‌బాబు


గోగినేని కోటేశ్వరరావు

ప్రజాశక్తి- ఈపూరు
మండలంలోని కొండ్రముట్ల-1 (219) సాగునీటి సంఘం అధ్యక్షుడి గడిపూడి వేణుగోపాలరావు డిసి: 26 వినుకొండ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. శావల్యాపురం, వినుకొండ, ఈపూరు మండలాల్లోని 11 సాగునీటి సంఘాల అధ్యక్షులు గడిపూడి వేణుగోపాలరావును డీసీ అధ్యక్షుడిగా, ఉపాధ్యక్షుడిగా ఎం.వెంకటసుబ్బారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరికి ఎన్నికల అధికారి వి.శ్రీదేవి ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి రావర్ల జగ్గారావు, సీనియర్ నాయకులు అయినాల కోటేశ్వరరావు, సర్పంచ్ జి.శ్రీనివాసరావు, కొచ్చర్ల సాగునీటి సంఘం అధ్యక్షులు నెల్లూరు శాంతారావు, నర్రా కిషోర్ పాల్గొన్నారు.




ధ్రువపత్రం అందుకుంటున్న నెల్లూరి రామారావు

ప్రజాశక్తి-చిలకలూరిపేట
చిలకలూరిపేట ఎన్ఎస్పి కార్యాలయంలో సాగర్ డిస్ట్రిబ్యూటర్ 21 డీసీ కమిటీ ఎన్నిక నిర్వహించగా చైర్మన్‌గా నెల్లూరి రామారావు, వైస్‌చైర్మన్‌గా మద్దుకూరి కృష్ణమూర్తి ఎన్నికయ్యారు. ఈ మేకు అధికారులు ధ్రువపత్రాలు అందించగా వీరిని టిడిపి నాయకులు అభినందించారు.

పసుపు రైతులకు అందని పరిహారం

బీమా కంపెనీలు వసూళ్లకు ముందు.. చెల్లింపులకు వెనుక

ఆవేదన వ్యక్తం చేస్తున్న కోల్డ్‌స్టోరేజ్ అగ్ని ప్రమాద బాధిత పసుపు రైతులు

మళ్లీ వివరాలకు విచారణ - అధికారుల తీరుతో రైతుల అసహనం

ప్రజాశక్తి - దుగ్గిరాల : దుగ్గిరాల శుభం కోల్డ్‌స్టోరేజీ అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన పసుపు రైతుల ధ్రువ పత్రాల విచారణ మంగళ వారం రెండవ రోజు కూడా కొనసాగింది. ఈ సందర్భంగా ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ బొంబాయి వారు పంపిన హైదరాబాద్ కు చెందిన యునైటెడ్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు ఫోరెన్సిక్ ఫైర్ ఆఫీసర్ జుబేర్ తదితరుల బృందం దుగ్గిరాల పసుపు మార్కెట్ యార్డ్ కి వచ్చి రైతులతో వారి బాండ్ల తదితర వివరాల ధ్రువీకరణ చేపట్టారు. వీరికి రైతు సంఘం నాయకులు మొలకా శివసాంబిరెడ్డి తదితరులు సహకారం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడారు. మానవ తప్పిదం, బీమా కంపెనీల నిర్లక్ష్యం వెరసి నట్టేట ముంచాయని వాపోతున్నారు. దుగ్గిరాలలోని శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ అగ్నిప్రమాద బాధిత పసులు రైతులు ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులకు వివరాలు అంద జేసేందుకు వచ్చిన వారు మాట్లాడుతూ జనవరి 19వ తేదీ కోల్డ్ స్టోరేజ్ యజమాని తప్పిదం వలన పండించిన పంట నష్టపోయామని ఇటీవల వచ్చిన వరదలకు తిరిగి పంట నష్టం జరిగిందని లంక ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బీమా కంపెనీలు డబ్బులు వసూలు చేస్తున్నాయి కానీ తిరిగి నష్టపరిహారం చెల్లించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వసూలు చేసిన డబ్బులు ఎక్కడికెళ్తున్నాయని ప్రశ్నించారు. ఇప్పటికైనా సకాలంలో మంత్రి సమక్షంలో చేసుకున్న ఒప్పందం ప్రకారం వెంటనే నష్టపరి హారం చెల్లిం చాలని, అగ్ని ప్రమాదం జరిగిన రోజునున్న ధర ప్రకారం క్వింటాలుకు రూ.12 వేల నష్టపరి హారం చెల్లించాలని డిమాండ్ చేశారు.



రైతుల ఫారాలు పూర్తి చేస్తున్న సాంబిరెడ్డి

మంత్రి సమక్షంలో ఒప్పందానికి విలువేది?



వేములపల్లి వెంకట్రామయ్య, అగ్నిప్రమాద బాధిత రైతు సంఘం నాయకులు

దుగ్గిరాల శీతలగిడ్డంగి ప్రమాదంలో సర్వం కోల్పోయిన రైతుల్ని ఆదుకుంటామని మంత్రి అచ్చంనాయుడు సమక్షంలో ఒప్పందం చేసుకున్నాము. దీనికి ముందు అనేక పోరాటాలుచేశాము. ఆందోళనలు చేపట్టాము. 15రోజులుపాటు తహశీల్దార్ కార్యాలయం వద్ద రిలే దీక్షలు చేపట్టాము. పార్టీలకతీతంగా రైతులకు న్యాయం జరగాలని మద్దతు తెలిపారు. ఈ నేపథ్యంలో మంత్రి చేసుకున్న ఒప్పందానికి విలువలేదాఅని ప్రశ్నించారు. ఇప్పటికి ఐదు నెలలు గడిచిపోయాయి.మళ్లీ అధికారులు వివరాలు సేకరిస్తున్నా మంటున్నారు. అసలు పరిహారం ఎప్పటికిఇస్తారు. రైతులు పరిస్థితి దయనీయంగా ఉంది.

188 బస్తాల సరుకు అగ్నికి ఆహుతయ్యింది



అన్నే రమేష్‌బాబు, రైతు, రేవేంద్రపాడు

2020లో కోల్డ్‌స్టోరేజ్‌లో పసుపు పెట్టాము. ప్రతి సంవత్సరం అద్దె చెల్లిస్తున్నాము. బాండ్ మారుస్తున్నారు. 2023లో అద్దె కట్టడానికి వెళ్ళాము. పుస్తకాలు లేవన్నారు 2024లో అమ్మదాము అనుకున్నాము. 188 బస్తాల సరుకు బుగ్గిపాలయ్యాయి. ప్రభుత్వం మారింది ఒప్పందం ప్రకారం ఎప్పుడు ఇస్తారో తెలియదు. అగ్ని ప్రమాదం జరిగిన రోజు క్వింటా రూ.12 వేలు ఉన్నది . అప్పటి ధర ప్రకారం క్వింటాకు రూ. 12 వేల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.

సొమ్ము ఎప్పుడిస్తారు..



గుళ్లపల్లి వెంకట సుబ్బారావు, రైతు, పెసర్లంక

వరదలు వచ్చాయి. వేసిన పంట ముంపునకు గురైనది తీవ్రంగా నష్టపోయాము. వ్యవసాయంపై పెట్టుబడి పెట్టడానికి డబ్బులు లేవు. ధరొస్తే అమ్ముకుందామని కోల్ట్‌స్టోరేజీలో పెట్టిన సరుకు కాలిపోయింది. మంత్రి సమక్షంలో చేసుకున్న ఒప్పందం ప్రకారం వెంటనే డబ్బులు చెల్లించాలి. మళ్లీ ఇప్పుడు విచారణకు వచ్చారు ఎప్పుడు ఇస్తారు తెలియదు. వెంటనే చెల్లించినట్లయితే వ్యవసాయ పనులకు పనికి వస్తాయి.



కోటేశ్వరరావు మృతదేహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

గుండెజబ్బుతో ఫొటోగ్రాఫర్ మృతి

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటీఎంసీ పరిధిలోని మెల్లెంపూడి గ్రామంలో సీనియర్ ఫొటోగ్రాఫర్ వనమా కోటేశ్వరరావు (54) సోమవారం గుండె జబ్బుతో ఆయన నివాసంలో మృతి చెందాడు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన భార్య ఆదిలక్ష్మి అంగన్వాడి టీచర్‌గా పని చేస్తుంది. కొద్దిరోజులుగా అనా రోగ్యంతో బాధపడుతూ కోటేశ్వరరావు ఇంటి వద్ద ఉంటు న్నారు. మంగళవారం ఉదయం కోటేశ్వర రావు మృతి వార్త తెలుసుకున్న సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, సిపిఎం సీనియర్ నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, టిడిపి గుంటూరు పార్లమెంట్ నాయకులు పటాన్ కాసింఖాన్, సిపిఎం మె ల్లంపూడి గ్రామ కార్యదర్శి కంచర్ల సాంబశివరావు, సిపిఎం నాయకులు కంచర్ల జేమ్స్, డోకిపర్తి యోహాన్ తదితరులు కోటేశ్వర రావు మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు.వారి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు.

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్



మండలంలోని నిడమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని జి పుష్ప రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలో ప్రతిభను చాటగా పలువురు అభినందించారు. గుంటూరు జిల్లా జట్టు బ్రాంజ్ మెడల్ సాధించుటలో కీలక పాత్ర పోషించి జట్టు విజయానికి తోడ్పడిందని ఈ సందర్భంగా చెప్పారు. పాఠశాల నుండి పుష్పాతో పాటు కే ఆనంద్, ఎం సంజయ్ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొన్నట్లు చెప్పారు. హైస్కూల్ హెచ్‌ఎం ఎస్.వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు ఏ బాలచంద్రారెడ్డి పాఠశాల పిడి నూతక్కి రవి, పాఠశాల ఎస్‌ఎంసి చైర్మన్ ఏ శివకృష్ణ విద్యార్థులను అభినందించారు.



ఎపి వక్ఫ్‌బోర్డు సభ్యులుగా షేక్ అక్రమ్ ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి మంగళగిరి


ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు సభ్యులుగా మంగళగిరి కి చెందిన షేక్ అక్రమ్ మంగళవారం ప్రమాణస్వీకారం చేశారు. అక్రమ్ వక్ఫ్ బోర్డు మెంబర్గా ప్రమాణ స్వీకారం చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేసారు.

డిప్యూటీ సిఎంకు రైతు నవీన్ వినతిపత్రం అందజేత

ప్రజాశక్తి మంగళగిరి



అనంతపూర్ జిల్లా హిందూపురం నుండి రైతు సమస్యలపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలవటానికి 760 కిలోమీటర్ల ప్రయాణం చేసి నవీన్ అనే రైతు మంగళగిరి జనసేన కార్యాలయానికి సోమవారం చేరుకున్నారు. రైతు అక్కడే ఉండడంతో మంగళవారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బయటకు వస్తున్న సమయంలో రైతు నవీన్ వినతిపత్రం అందజేశారు. డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించి తగిన పరిష్కారం చేస్తానని రైతుకు హామీ ఇచ్చారు.



వ్యవసాయ కార్మికురాలు అవ్వమ్మ కన్నుమూత

వ్యవసాయ కార్మికురాలు అవ్వమ్మ కన్నుమూత

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయా కార్మికురాలు కోలాంటి అవ్వమ్మ (63) సోమవారం రాత్రి గుండెపోటుతో మరణించింది. ఆమెకు కొడుకు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అవ్వమ్మ గత కొంతకాలంగా అనా రోగ్యంతో బాధపడుతూ ఇంటివద్దే ఉంటున్నారు. సోమవారం రాత్రి ఉన్నట్టుండి గుండెపోటు రావడంతో ఇంటిలోనే కుప్ప కూలి కన్నుమూశారు. విషయం తెలుసుకున్న సిపిఎం తాడేపల్లి మండల సీనియర్ నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, సిపిఎం కుంచనపల్లి గ్రామ ఒకటవ శాఖ కార్యదర్శి అమ్మిశెట్టి రంగారావు, సిపిఎం మెల్లెంపూడి గ్రామ శాఖ కార్యదర్శి కంచర్ల సాంబశివరావు, సిపిఎం నాయకులు కంచర్ల జేమ్స్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు కంచర్ల మరియమ్మ, అవ్వమ్మ స్వగహంలో ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి, నివాళులర్పించారు.



96 సంవత్సరాలు నిండిన గంగాధరరావును సన్మానిస్తున్న సభ్యులు

మంగళగిరిలో పెన్షనర్స్‌డే వేడుకలు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని ఇందిరా కళామందిర్ వేదికపై పెన్షనర్స్ డే ని పురస్కరించుకొని పెన్షనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పెన్షనర్స్ డే వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా 75 సంవత్సరాలు నిండిన 30 మందిని సన్మానించారు. అదేవిధంగా 96 సంవత్సరాలు వయసులో ఉన్న జి గంగాధరరావును ఘనంగా సత్కరించారు. అసోసియేటెడ్ ప్రెసిడెంట్ బాపనపల్లి వీరాంజనేయులు,. అసోసియేషన్ అధ్యక్షులు వి గోపిరెడ్డి, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి పరిధిలోని వెలగపూడిలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక క్రీస్తు ఫెలో షిప్ చర్చి పాస్టర్ సన్నెకంటి మోసెస్ పారిశుధ్య కార్మికులకు వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాస్టర్ భూషణం, రాణి, కమలమ్మ, సౌజన్య పాల్గొన్నారు.

రైతుల సమస్యలకు సత్వరమే పరిష్కారం

ప్రజాశక్తి - దుగ్గిరాల

రైతుల సమస్యలు సత్వర పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు ఎంతో ఉపయోగపడతాయని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఏ లక్ష్మీకుమారి అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులో ఆమె మాట్లాడారు. రైతుల భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ఈ సదస్సులు వేదికలు అన్నారు. తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగ రాష్ట్ర కార్యదర్శి గూడూర్ వెంకటరావు మాట్లాడుతూ రైతులు పదేపదే ఆఫీసుల చుట్టూ తిరుగుకుండా వారి సమస్యలు ఒకే చోట పరిష్కారం అవుతాయన్నారు. ఈ సదస్సులను రైతు లు వినియోగించు కోవాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఐ సునీత సర్వేయర్ గోపాలరావు గ్రామ కార్య దర్శి కె వివేకానంద, టిడిపి నాయకులు గద్దె శ్రీనివాస్ పర్వతనేని హర్ష ఏమినీ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కెఎస్‌ఆర్ షూ కంపెనీ వితరణ

ప్రజాశక్తి - చేబ్రోలు

పొన్నూరు మండలం బ్రాహ్మణ కోడూరు గ్రామంలోని అనాథ పిల్లల ఆశ్రమం చైల్డ్ హోమ్ విద్యార్థులు 50 మందికి చేబ్రోలు కెఎస్‌ఆర్ షూ కంపెనీ ఆధ్వర్యంలో దుప్పట్లు, చెప్పులు, దుస్తులు అందజేశారు. మంగళ వారం నిర్వహిం చిన కార్యక్రమంలో విద్యార్థులకు వస్తువులతో పాటు మంచి ఆహారాన్ని అందజేశారు. హోమ్‌కేర్ టేకర్ సుధీర్ మాట్లాడుతూ కె ఎస్ ఆర్ షూ కంపెనీ ఎక్స్ సర్వీస్ మెన్ కోడూరు సంగీతరావు , ఆయన కుమార్తెలు డాక్టర్ కోడూరు రాజ్యలక్ష్మి తదితరులు వరుసగా గత నాలుగు సంవత్సరాల నుండి క్రిస్టమస్ పండుగ సందర్భంగా పిల్లలకు అవసరమైన వస్తువులను ఉచితంగా ఇవ్వటం జరుగుతుందని అన్నారు. వారికి హోం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని సుధీర్ తెలిపారు.



ఇసుక లోడింగ్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఇసుక రీచ్‌లో నిబంధనలు పాటించాలి

మున్నంగిలో విజిలెన్స్ ఎస్‌పి తనిఖీ - ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - కొల్లిపర

దిగిరాని ఇసుక ధరలు అనే శీర్షిక సోమవారం ప్రజాశక్తిలో ప్రచురించడంతో స్పందించిన గుంటూరు రీజనల్ విజిలెన్స్ ఎస్పీ సూర్య శ్రావణ కుమార్ ఆధ్వర్యంలో విజిలెన్స్ మైనింగ్ అధికారులు మంగళవారం కొల్లిపర మండల పరిధిలోని మున్నంగి ఇసుక రిచ్‌ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు నదిలో ట్రాక్టర్ల ద్వారా ఇసుక లోడింగ్ ప్రదేశాన్ని పరిశీలించి అక్కడ కూలీలను సమాచారం అడిగి తెలుసుకున్నారు. నదిలో కూలీల ద్వారా ట్రాక్టర్ల తో లోడింగ్ చేసి డంపింగ్ యార్డ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వము నిర్ణయించిన ధరలకే ఇసుక లోడింగ్ చేస్తున్నారా లేదా అధిక ధరలు వసూలు చేస్తున్నారా లేదా అని లారీ డ్రైవర్లను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా రీజినల్ విజిలెన్స్ ఎస్పి సూర్య శ్రావణకుమార్ మాట్లాడుతూ ఇసుక రీచ్ లలో ప్రభుత్వము విధించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని నదిలో యంత్రాల ద్వారా లోడింగ్ చేసిన, అధిక ధరలు వసూలు చేసిన తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీ లోవిజిలెన్స్ సిఐలు కొమ్మాలపాటి చంద్రశేఖర్ పి శివాజీ మైనింగ్ అధికారిని కావ్య తదితరులు పాల్గొన్నారు

రిపబ్లిక్ డే పరేడ్‌కు ఎఎన్‌యు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు 2025 జనవరి 26న ఢిల్లీలో జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌నకు ఎంపికయ్యారని ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఇంచార్జ్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ వి .దివ్య తేజో మూర్తి తెలిపారు. ఈ మేరకు ఎంపికైన వాలంటీర్లను మంగళవారం ఇన్చార్జి వీసి ఆచార్య కె .గంగాధర రావు, ఇన్చార్జి రెక్టర్ ఆచార్య కే రత్న షీలా మణి, ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం తదితరులు అభినందించారు. ఈ పరేడ్ కు రాష్ట్రవ్యాప్తంగా పదిమంది విద్యార్థులు ఎంపిక కాగా నాగార్జున విశ్వవిద్యాలయం నుండి ఇద్దరు ఎంపికయ్యారు. వర్సిటీలోని ఆర్కిటెక్చర్ కళాశాల నుంచి ఎం. శిరీష, హిందూ కళాశాల నుంచి సిహెచ్ రుత్విక్ బాబు ఎంపికైనట్టు పేర్కొన్నారు. దేశభక్తి, లౌకికవాదం, జాతీయ సమైక్యతతో పాటు సామాజిక అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములై ఉన్నత శిఖరాలను అధిరోహించాలని , క్రమశిక్షణలో యూనివర్సిటీ గర్వించేలా ఎదగాలని ఆకాంక్షించారు.

ఎల్ఎల్ఎం, 5 ఏళ్ల ఎల్ఎల్‌బి కోర్సులకు స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ కళాశాలలో ఉన్న ఎల్ఎల్ఎం, కోర్సుతోపాటు బిఏ ఎల్ఎల్‌బి, బిబిఎఎల్ ఎల్ బి ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సులకు ఈనెల 23వ తేదీన స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు అడ్మిషన్ల డైరెక్టర్ డాక్టర్ పి. బ్రహ్మాజీరావు తెలిపారు. ఈ కోర్సుల్లో ప్రవేశాలు పొందేందుకు ఏపీ లా సెట్/ పీజీ లా సెట్ 2024లో ర్యాంకులు సాధించిన వారికి మాత్రమే ప్రవేశాలు కల్పించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కోర్సులలో ప్రవేశాలు పొందే అభ్యర్థులు ఈనెల 23న ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అలాగే ఎల్ ఎల్ ఎం కోర్సులో ఇంటర్నల్ స్లైడింగ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 18న ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు యూనివర్సిటీలో ఉన్న ఆర్ట్స్ కళాశాలలో ఈ ఇంటర్నల్ స్లైడింగ్ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

ఆర్‌విఆర్‌లో హ్యాకథాన్ పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు



పోటీలను ప్రారంభిస్తున్న కెల్‌యు డీన్ నరసింహరాజు

కంపెనీలలో కొలకొన్న సమస్యలకు సత్వరమే సులభతర పరిష్కార మార్గాలు చూపే విధంగా విద్యార్థులు ఆలోచనలు చేయాలని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని పేర్కొన్నారు. కళాశాల ఐఈఈఈ, ఐఈఎస్ స్టూడెంట్ బ్రాంచ్ చాప్టర్, కళాశాల ఐఐసి చాప్టర్‌ల సంయుక్త సహకారంతో అర్బన్ ఎక్స్ రీథింక్, డిజైన్ అండ్ హ్యాక్ యూ సిటీస్ ఫ్యూచర్ అనే పేరుతో నిర్వహించిన రాష్ట్ర స్థాయి 24 గంటల హ్యాకథాన్ పోటీలను మంగళవారం కళాశాలలోని ఆర్‌జెఈ నెస్ట్ ఇంక్యుబేషన్ సెంటర్‌లో నిర్వహించారు. ఈ పోటీల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి అనేక కాలేజిల విద్యార్థులు పాల్గొన్నారు. కెఎల్ యూనివర్సిటీ డిటిఐ డీన్ ప్రొఫెసర్లు డాక్టర్ కె.నరసింహ రాజు ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కళాశాల స్థాయి విద్య నుండే వినూత్న ఆలోచనలతో నూతన ఆవిష్కర ణలు చేస్తూ అంకుర పరిశ్రమల స్థాపనకు నిత్యం కృషి చేయాలని, సాంకేతికతలో తలెత్తే సమస్యల పరిష్కారానికి నూతన మార్గాలను శోధించాలన్నారు. విద్యార్థుల్లోని నైపుణ్యాలను వెలికి తీయటానికి ఇలాంటి పోటీలు దోహదపడతాయని కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



బెలూన్లు ఎగురవేసి క్రీడలను ప్రారంభిస్తున్న డిఎస్‌సి గోలి లక్ష్మయ్య తదితరులు

ఎంబిటిఎస్‌లో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

నల్లపాడులోని ఎంబిటిఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజిలో మంగళవారం ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ (మెన్) ప్రారంభం అయ్యింది. సిఐడి డిఎస్పీ గోలి లక్ష్మయ్య, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి పి.నరసింహారెడ్డి, పివిఆర్ చలపతి మెటల్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లా వెంకటేశ్వరరావు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో పైకి రావాలంటే చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. ఆటల ద్వారా శారీర దృఢత్వం, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఈ స్పోర్ట్ మీట్‌కు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజిల నుండి దాదాపు 400 మందికిపైగా విద్యార్థులు పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ టి.శేఖర్ తెలిపారు.

క్రీడల్లో టిజెపిఎస్ విద్యార్థులకు స్వర్ణాలు

ప్రజాశక్తి-గుంటూరు



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల సెక్రెటరీ తదితరులు

స్థానిక టి.జె.పి.ఎస్ కాలేజిలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులు ఇటీవల ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో జరిగిన అంతర కళాశాలల అథ్లెటిక్స్ పోటీలలో ఐదు స్వర్ణపతకాలు గెలిచారని కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ కె.వి.బ్రహ్మం తెలిపారు. మధు కావ్యరెడ్డి 100, 200 మీటర్ల పరుగుపందెం, పి.శ్రీనివాస్ 400 మీటర్ల హడిల్స్, యస్.కార్తీక్ 110 మీటర్ల హడిల్స్, ఈశ్వర్ లాల్‌నాయక్ 20 కిలోమీటర్ల నడక విభాగాలలో స్వర్ణ పథకాలు కైవసం చేసుకున్నారని అంతే కాకుండా వీళ్ళు ఒడిస్సా రాష్ట్రం, భువనేశ్వర్‌లో ఈనెల 26 నుండి 30వ తేదీ వరకు కిస్ యూనివర్సిటీలో జరిగే అలిండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీలలో పాల్గొంటారన్నారు. ఈసందర్భంగా సెక్రెటరీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు, తమకు ఇష్టమైన క్రీడలో తప్పనిసరిగా రాణించాలని టిజెపిఎస్ కాలేజి సెక్రెటరీ కె.వి.బ్రహ్మం అన్నారు. క్రీడల్లో రాణించే విద్యార్థులను ఎప్పుడూ ప్రోత్సహిస్తామని ట్రెజరర్ వి.కష్ణానంద్ తెలిపారు. క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల సెక్రెటరీ, ట్రెజరర్‌తోపాటు, ప్రిన్సిపాల్ డాక్టర్ యస్.అనితాదేవి, అధ్యక్షులు పోలిశెట్టి శ్యాంసుందర్ తదితరులు అభినందించారు.

ఎదిగే కొద్ది వొదిగి ఉండాలి : కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



మాజీ ఎంపి పివిజి రాజుపై పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అశోక్ గజపతిరాజు తదితరులు

రాజకీయ నాయకులు అహం విడనాడి ఎదిగే కొద్ది వొదిగి ఉండాలని కేంద్ర మాజీ మంత్రి పి.అశోక్ గజపతిరాజు పిలుపు నిచ్చారు. బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో డాక్టర్ పి వి జి రాజు శత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అశోక గజపతిరాజు మాట్లాడుతూ ఎదిగే కొద్ది అహం పెంచుకోవద్దని, సమయ పాలన పాటించమని చెబుతూ సాధారణ వ్యక్తులుగా క్రమశిక్షణతో పెరగాలని తన తండ్రి చెప్పిన మాటలను గౌరవిస్తూ జీవిస్తున్నా నన్నారు. ప్రాథమిక విద్య మాతృభాషలో ఉండాలని, పర భాష వ్యామోహంలో పడరాదని, ప్రపంచ దేశాలన్నీ ప్రాథమిక విద్యను మాతృభాషలోనే కొనసాగి స్తున్నాయని గుర్తు చేశారు. గత ప్రభుత్వం ప్రాథమిక విద్యలో మాతృభాషను తొలగించడం వలన 10 లక్షల మంది బాలబాలికలు విద్యకు దూరమైనారని, వేలాది పాఠశాలలు మూత పడ్డాయన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర రాజధానిని తాకట్టు పెట్టిందని, ప్రపంచంలో మరి ఏ దేశమూ ఇలాంటి దుర్మార్గమైన పని చేపట్టలేదన్నారు. అవనిగడ్డ శాసనసభ్యులు డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ ప్రసంగిస్తూ డాక్టర్ పి.వి.జి. రాజు ఐదు సార్లు ఎమ్మెల్యేగా, నాలుగు సార్లు లోక్ సభ సభ్యునిగా, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రిగా పనిచేశారని, భారతదేశంలో కెల్ల గొప్ప దాత అని కొనియాడారు. బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ప్రసంగిస్తూ ఉత్తర కోస్తా జిల్లాలలో విజయనగర రాజుల నుండి ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని మేలు పొందని వారు లేర న్నారు. డాక్టర్ పి.వి.జి.రాజు తన కోటలను, ప్యాలెస్‌లను విద్యాసంస్థలకు అందించారని, దాదాపు 17 వేల ఎకరాలు సింహాచలం దేవ స్థానానికి బహుకరించారన్నారు. డాక్టర్ పొదిల ప్రసాద్ ప్రసంగిస్తూ సంపాదించిన మొత్తంలో కొంతమేరకు తిరిగి సమాజానికి వినియోగిం చాలని కోరారు. జింఖానా ఆధ్వర్యంలో రూ.100 కోట్ల విరాళంతో మాత శిశు సంరక్షణ కేంద్రాన్ని ప్రారంభించబోతున్నామని, డాక్టర్ పొదిల ప్రసాద్ సూపర్ స్పెషాలిటీ బ్లాక్ పైన మరో రెండు అంతస్తులు నిర్మించి పేద రోగులకు తోడ్పడుతున్నా మన్నారు. హీల్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కోనేరు సత్య ప్రసాద్ మాట్లాడుతూ 16000 మంది అనాథ పిల్లలకు అత్యున్నత విద్యను అందించామని, ప్రస్తుతం మరో నాలుగు వేల మంది అనాథ పిల్లలకు వివిధ ప్రాంతాలలో విద్యను అందిస్తున్నా మన్నారు. ప్రముఖ గాయకులు గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ పి.వి.జి రాజు తన చివరి జీవితాన్ని నిరాడంబరంగా గడిపారన్నారు. డాక్టర్ పి.వి.జి రాజు విద్యా పురస్కారాలను శారదానికేతన్ వ్యవస్థాపకులు ఉన్నవ లక్ష్మీ నారాయణ, లక్ష్మీబాయమ్మ దంపతుల వారసురాలు వి.హేమ, శ్రీ పాటిబండ్ల సీతా రామయ్య హై స్కూల్ అధ్యక్షులు పాటిబండ్ల విష్ణువర్ధన్‌కు, హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ఫర్ ఆల్ (హీల్) వ్యవస్థాపకులు డాక్టర్ కోనేరు సత్యప్రసాద్ లకు అశోక్ గజపతి రాజు ప్రధానం చేశారు. పెనుమెత్స నాగరాజు సహకారంతో ప్రచురించిన పూసపాటి రాజుల యొక్క పూర్వోత్తరం చారిత్రిక గ్రంధాన్ని పి. అశోక్ గజపతిరాజు ఆవిష్కరించారు. తొలుత పి .వి .జి .రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు ఘనంగా నివాళులు అర్పించారు. మానవత నేతలు పావులూరి రమేష్, టి. ధనుంజయ రెడ్డి, రెడ్ క్రాస్ డిస్ట్రిక్ ఫీల్డ్ ఆఫీసర్ షేక్ జానీ రసూల్, బొమ్మిడాల శ్రీకష్ణమూర్తి ఫౌండేషన్ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు, శాసన మండలి సభ్యులు కె .ఎస్. లక్ష్మణరావు, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, ఇండియన్ టొబాకో అసోసియేషన్ కార్యదర్శి యార్లగడ్డ చౌదరి తదితరులు ప్రసంగించారు.

ఎపి మెడిటెక్ జోన్‌తో చలపతి ఒప్పందం

ప్రజాశక్తి-గుంటూరు



ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న జితేంద్రశర్మ, చలపతి ప్రిన్సిపాల్

లాంలోని చలపతి ఫార్మసీ కళాశాల విశాఖపట్నం ఆంధ్ర ప్రదేశ్ మెడిటెక్ జోన్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎఎంటిజెడ్) తో ఫార్మసీ కళాశాలల రంగంలో మొదటి కళాశాలగా ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు తెలిపారు. ఎఎంటిజెడ్ సీఈవో డాక్టర్ జితేంద్ర శర్మ, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు మంగళవారం ఒప్పందంపై సంతకం చేశారు. ఈ ఒప్పందం ద్వారా ఆరోగ్య పరిశ్రమలో సాంకేతిక అభివద్ధి, ఉత్పత్తి, ఆరోగ్యరంగ అభివృద్ధి, పరిశోధన, ఉపకరణాల తయారీ మొదలైనవి కలిసి పనిచేయడం ద్వారా పరస్పర ప్రయోజనాలు సాధించవచ్చని జితేంద్ర శర్మ అన్నారు. ఎఎంటిజెడ్ అనేది కామన్ మ్యానుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీస్ అండ్ కామన్ సైంటిపిక్ ఫెసిలిటీస్‌తో కూడిన దేశంలోనే ప్రధాన వైద్య సాంకేతిక పార్కు అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ టెక్నాలజీ జోన్ ప్రపంచంలోనే అతిపెద్ద మెడికల్ టెక్నాలజీ తయారీ క్లస్టర్‌లో ఒకటని అన్నారు. వంద కంటే ఎక్కువ కంపెనీలు ప్రాణాలను రక్షించే వైద్య పరికరాల పరిశోధన, అభివద్ధి, ఉత్పత్తిపై పనిచేస్తున్నాయన్నారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎఎంటిజెడ్‌తో భాగస్వామ్యం వల్ల నూతన సాంకేతికతలు అభివృద్ధి చెంది, సులభంగా అందుబాటులోకి వస్తాయని, పరిశోధన, అభివద్ధి క్షేత్రంలో పెద్ద ముందడుగు అవుతుంది అని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, అధ్యాపకులకు చలపతి విద్యా సంస్థల అధినేత వై.వి.ఆంజనేయులు శుభా కాంక్షలు తెలియజేశారు.

రైతు సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి-గుంటూరు

విజ్ఞాన్స్ సదస్సులో సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్‌చైర్మన్ టి.విజయ్‌కుమార్



పాంప్లెట్స్ విడుదల చేస్తున్న విజయ్‌కుమార్, తదితరులు

రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, జీవనోపాధి మెరుగుదలకు కృషి చేయడమే రైతు సాధికార సంస్థ ప్రధాన లక్ష్యమని సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్‌చైర్మన్ టి.విజయ్ కుమార్ అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్స్ యూని వర్సిటీలో ఆసియా–పసిఫిక్ అసోసియేషన్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ ఇనిస్టిట్యూట్స్, యూరోపియన్ ప్లాంట్‌హెల్త్ రీసెర్చ్ అండ్ కోఆర్డినేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో 'ప్లాంట్ హెల్త్ ఇన్ ఆసియా– రీసెర్చ్ ప్రయారిటీస్ అండ్ పార్ట్‌నర్‌షిప్స్' అనే అంశంపై రెండ్రోజుల సదస్సును మంగళవారం ప్రారంభించారు. సదస్సులో టి.విజయ్‌కుమార్ మాట్లాడుతూ రైతులకు ఆర్థిక, సాంకేతిక సహాయం, ఉచిత సలహాలు, మార్గదర్శకాలు అందిస్తామన్నారు. వీటితోపాటు సేంద్రియ వ్యవసాయాన్ని కూడా ప్రోత్సహిస్తామన్నారు. రైతులకు వ్యవసాయ పెట్టుబడుల కోసం సబ్సిడీలు అందించడం, పంటల బీమా పథకా లను అమలు చేయడం, పంటల డైవర్సిఫికేషన్, రైతులను వివిధరకాల పంటలు సాగు చేసుకునేలా ప్రోత్సహించడం, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తామన్నారు. బ్యాంకాక్ లోని అపారి ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డాక్టర్ రవి ఖేతర్‌పాల్ మాట్లాడుతూ ఆహార ఉత్పత్తి నుంచి విని యోగం వరకు వ్యవసాయ–ఆహార వ్యవస్థలో ఆధునిక పద్ధతులను అనుసరించడం అవసర మన్నారు. వక్షాల ఆరోగ్యాన్ని పరిరక్షిం చడంలో ఫీల్డ్ సెన్సార్లు, డ్రోన్లు, డిజిటల్ పద్ధతుల ఉపయోగం ఎక్కువగా కనిపిస్తుం దన్నారు. ఈటెక్నాలజీలు వ్యవసాయ ప్రదేశా లలో తక్షణమే వ్యాధులను గుర్తించి, వాటిని నివారించేందుకు సహకరి స్తాయని వెల్లడించారు. స్మార్ట్ ఫోన్లు, డేటా అనలిటిక్స్ ఆధారంగా పురుగుల దాడిని ముందుగానే అంచనా వేసి, సమయాను కూలంగా చర్యలు తీసుకోవడం సాధ్యమవ ుతుందన్నారు. కార్యక్రమంలో యూరో పియన్ ఫైటోశానిటరీ రీసెర్చ్ కోఆర్డినేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ బల్దిస్సెర జీవాని, హైదరాబాద్ లోని ఐకార్–ఐఐవోఆర్ ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ కే.ఎస్.వరప్రసాద్, అపారి టెక్నికల్ కోఆర్డినేటర్ డాక్టర్ పాల్‌డబ్ల్యూజే టేలర్, సౌత్ ఆసియా కాబి ఇంటర్నేషనల్ రీజనల్ డైరక్టర్ డాక్టర్ వినోద్ పండిట్, విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ పాల్గొన్నారు.